జనరాజకీయం కోసం ...

₹ 10/-

# లోక్‌సత్తా టైమ్స్

సంపుటి - 3   సంచిక - 3

పక్షపత్రిక

ఫిబ్రవరి 1-15, 2012



## ఆధ్యాత్మికతకు కొత్త అర్థాన్నిచ్చిన స్వామి వివేకానంద

డా॥ జయప్రకాష్ నారాయణ్ ప్రసంగ వ్యాసం ఈ సంచికలో ప్రత్యేకం







కూకట్‌పల్లి నియోజకవర్గంలో రిపబ్లిక్ దినోత్సవ దృశ్యాలు







లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రిపబ్లిక్ దినోత్సవ దృశ్యాలు

జన రాజకీయం కోసం...

# లోక్‌సత్తా టైమ్స్

పక్షపత్రిక ఫిబ్రవరి1-15, 2012

సంపుటి - 3 సంచిక - 3

## లోపలి పేజీల్లో...

2జీ లైసెన్సుల రద్దు-లోక్‌సత్తా విజయం..5

ఐదు రాష్ట్రాల ఎన్నికలు........................ 7

ధాన్యం అమ్ముకునే స్వేచ్ఛ కోసం........... 9

సమాచార హక్కు ప్రజలకు దక్కేనా....... 10

ఆధ్యాత్మికతకు కొత్త అర్థాన్నిచ్చిన వివేకానంద... 13

నాటి రాజకీయాలకు ప్రతీక................. 21

మద్యంపై ప్రభుత్వాల తీరు గర్హనీయం.... 23

73 దేశాల విద్యార్థులకు ప్రపంచ పరీక్ష..24

భీమసింగిలో అవకతవకలు నిజమే....... 26

జిల్లాల సమాచారం............................ 28

## సంపాదకవర్గం

**డా॥ జయప్రకాష్ నారాయణ్**
ప్రధాన సంపాదకులు

**డి.వి.వి.యస్. వర్మ**
సంపాదకులు

**సంపాదక వర్గం**

జి. రాజారెడ్డి
బండారు రామ్మోహన్‌రావు
కొంగర గంగాధరరావు
కె.వి. కుటుంబరావు
సి.హెచ్.ఎస్. మాధవరావు

బుక్ & కవర్ డిజైన్ : సునీత ఆరిమిల్లి
డి.టి.పి : జ్యోతి తాటి
ఫొటోలు : ఎన్. సంజీవ్ కుమార్

# అవినీతికి సుప్రీం కోర్టు కళ్లెం

## సంపాదకీయం

ఫిబ్రవరి2వ సుప్రీంకోర్టు తేదీన ఒక చారిత్రాత్మక తీర్పునిచ్చింది. లాలూచీ అవినీతికి కళ్లెం వేసింది. 2 జి కుంభకోణంలో అడ్డదారులలో లబ్ధిపొందిన 122 లైసెన్సులను రద్దు చేసింది. లైసెన్సుల మంజూరుకు కొత్త నియమావళిని సిఫారసు చెయ్యాలని ట్రాయ్‌కి సూచించింది. వీటి ఆధారంగా ప్రభుత్వం పారదర్శకంగా లైసెన్సుల కేటాయింపుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. అక్రమ మార్గాలలో లైసెన్సులు పొందిన 5 కంపెనీలకు 5 కోట్లు జరిమానాను విధించింది. ఇతర మరికొన్ని కంపెనీలకు 50 లక్షల జరిమానాను విధించింది.

ఇది ఒక అసాధారణమైన తీర్పు, దేశమంతా అవినీతిలో మునిగి తేలుతున్న స్థితిలో జాతికి ఊరటనిచ్చే తీర్పు. ఈ కుంభకోణంలో ప్రధాన సూత్రధారులంతా ఇప్పటికే జైలు పాలయ్యారు. ఈ తీర్పు కేవలం టెలికాం పరిశ్రమకే పరిమితంగా చూడకూడదు. మన కార్పొరేట్‌రంగంలో చాలా పరిశ్రమలు ఇలాంటి లాలూచీ అవినీతిమీదే పైకి ఎగబాకుతున్నాయి. తమ డబ్బునీ, పలుకుబడినీ వినియోగించుకుని ప్రజాప్రతినిధుల్ని, బ్యూరోక్రాట్లనీ లోబర్చుకుని లాభాల వేట సాగిస్తున్నాయి. అలాగే ప్రభుత్వనేతలు, బ్యూరోక్రాట్లు దీనిని ఒక ఆదాయ వనరు చేసుకున్నారు. ఇలాంటి అనైతిక వ్యాపార వర్గాలకి, రాజకీయనేతలకీ, బ్యూరోక్రాట్లకీ శాశ్వతంగా గుర్తుండేలా ఈ తీర్పు వచ్చింది. ఇలాంటి నీతిబాహ్యమైన కార్యకలాపాలకి ఒడిగట్టేవారికి పొందే లాభం కంటే పోగొట్టుకునేది అధికం అన్నదే ఈ తీర్పు సారాంశం.

ఇలాంటి అక్రమాలే గనుల లీజులలో, భూపందేరాలలో నిత్యం సాగిపోతున్నాయి. ముందు వచ్చిన వారికి ముందు లైసెన్సు మంజూరు పద్ధతి నడుస్తున్నది. పోటీ వేలం పాటలను పక్కన పెట్టి తమకు లబ్ధి చేకూర్చే వారికి దేశసంపద లూటీ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నారు. ఇలాంటి వాటన్నింటి మీదా విచారణ జరిగితీరాలి. ఈ తీర్పు ఆ పాపాల పుట్ట బద్దలు కావడానికి తిరిగి జాతి సంపద ప్రజలపరం కావడానికి దోహదం చెయ్యాలి.

2జి కుంభకోణం మీద లోక్‌సత్తా పార్టీ తొలినుండీ ఈ ప్రతిపాదనలనే చేసింది. పోస్టుకార్డుల ఉద్యమం ద్వారా ప్రధాని దృష్టికి తెచ్చింది. సభలు సమావేశాలు నిర్వహించి ఈ దారి దోపిడీని ప్రజల్లో ఎండగట్టింది. అంతిమంగా ఈ లైసెన్సులు రద్దు చెయ్యాలని తిరిగి బహిరంగ వేలంలో వాటి కేటాయింపులకు చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దేశంలో అత్యంత ప్రతిష్ట, విశ్వసనీయత గల ప్రముఖులను లోక్‌సత్తా అధినేత డా॥ జయప్రకాష్ నారాయణ్ సమీకరించి ఈ వ్యాజ్యాన్ని నిర్వహించారు. ఈ తీర్పు ప్రజల విజయం. దీనిస్ఫూర్తితో అవినీతి మీద పోరాటాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలి. ■

## పట్టణాల పిట్టలు చెట్ల కోసం వలసలు



*Indian ink సౌజన్యంతో....*

# కార్టూన్ కార్నర్

## రచనలు పంపండి

'లోక్‌సత్తా టైమ్స్' పత్రికలో ప్రచురణ కోసం వ్యాసాలు, గేయాలు, కార్టూన్‌లు, ఉత్తరాలు ఈ కింది చిరునామాకు పంపండి.

**ఎడిటర్, లోక్‌సత్తా టైమ్స్,**
8-2-674బి/2/9, ప్లాట్ నం : 93
హ్యాపీ వ్యాలి, రోడ్ నం. 13ఎ,
బంజారాహిల్స్, హైదరాబాద్ - 500 034

**ఫోన్ నంబర్లు :**
**040-23311817, 23311819, 23311820, 23312829**
**ఫ్యాక్స్ : 040-23310612**
accountsdept@loksatta.org
loksattatimeslsp@gmail.com

## చందా వివరాలు

*జన రాజకీయ వాణి 'లోక్‌సత్తా టైమ్స్' పత్రిక చందాదారులుగా చేరండి... చేర్పించండి. సంప్రదించవలసిన ఫోన్ నం:* **040-23311817**
*సెల్ : 80085 07934*

*విడి ప్రతి : రు. 10 ,*
*ఏడాది చందా : రు. 200*
*మూడేళ్ళ చందా : రు. 500*

*చందా రుసుమును "లోక్‌సత్తా టైమ్స్" ఎకౌంట్ నం: 62007167836 ఎస్.బి.హెచ్., పంజాగుట్ట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట ఆన్‌లైన్ క్రెడిట్ చేసి వివరాలను ఇ-మెయిల్ చెయ్యవచ్చు.*

## లోక్‌సత్తా ప్రకటన రేట్లు

| | బ్లాక్ & వైట్, | మల్టీకలర్ |
|---|---|---|
| సగం పేజీ | ₹ 2,500 | |
| పూర్తి పేజీ | ₹ 5,000 | ₹ 10,000 |
| సెంటర్ స్ప్రెడ్ | ₹ 10,000 | ₹ 20,000 |
| బ్యాక్‌పేజి | - | ₹ 20,000 |
| ఫ్రంట్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |
| బ్యాక్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |

- ప్రకటన రుసుము Loksatta Times పేరిట హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చెక్/డిడి రూపంలో పంపగలరు.

# 2జీ లైసెన్సుల రద్దు - లోక్‌సత్తా విజయం
# కార్పొరేట్ లాలూచీ కట్టడికి ఇది తొలి మెట్టు : జేపీ




ఎటువంటి పోటీబిడ్డింగ్, పారదర్శకత లేకుండా లాలూచీ పడి కేటాయించిన 2 జీ స్పెక్ట్రం 122 లైసెన్సుల్ని రద్దు చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాన్ని లోక్‌సత్తా పార్టీ మనస్ఫూర్తిగా స్వాగతించింది. "2జీ స్పెక్ట్రం లైసెన్సుల రద్దుని కోరుతూ డిసెంబర్, 2010లో సుప్రీంకోర్టులో లోక్‌సత్తా పిటిషన్ దాఖలు చేసింది. లాలూచీతో అవినీతికి పాల్పడ్డ కేసులలో లంచం ఇచ్చి లాభాలు పొందినవారి నుంచి ఆ సొమ్మును కక్కించకపోతే భవిష్యత్తులో అవినీతిని, లాలూచీని అడ్డుకోవటం సాధ్యంకాదని వాదించింది. అత్యున్నత న్యాయస్థానం లోక్‌సత్తా వాదనల్ని మన్నించి బలపరిచింది. 2జీ లైసెన్సుల కేటాయింపు ఏకపక్షంగా, రాజ్యాంగవ్యతిరేకంగా జరిగాయని సుప్రీంకోర్టు నిర్ద్వంద్వంగా ప్రకటించింది" అని పార్టీ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ హర్షం వ్యక్తంచేశారు.

ఇక్కడ లోక్‌సత్తా పార్టీ ప్రధాన కార్యాలయంలో జేపీ మీడియాతో మాట్లాడుతూ... కార్పొరేట్ అవినీతికి, లాలూచీకి వ్యతిరేకంగా పోరాటంలో ఈ తీర్పు కీలక అడుగని, ఈ పోరాటాన్ని ఇప్పుడు పోటీబిడ్డింగ్, పారదర్శకత లేకుండా జారీచేసిన గనుల లీజులకు, భూముల కేటాయింపులకు కూడా వర్తింపచేయాల్సుందని అన్నారు. ఎమ్మార్‌లో ఇష్టమొచ్చినవారికి

## 2జీ కుంభకోణం ఇదీ...కథాక్రమం...

- **2007 ఆగస్టు 7 :** టెలికం మంత్రిత్వశాఖ 2జీ స్పెక్ట్రమ్‌తో పాటు యూనివర్సల్ యాక్సెస్ సర్వీస్ (యూఏఎస్) లైసెన్సుల కేటాయింపు ప్రక్రియను ప్రారంభించింది.
- **నవంబరు 2 :** 2జీ స్పెక్ట్రమ్ కేటాయింపులు పారదర్శకంగా జరపాలని, లైసెన్సు ఫీజు సహేతుకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎ. రాజాకు ప్రధాని మన్మోహన్ లేఖ. అయితే ప్రధాని చేసిన చాలా సిఫారసులను నిరాకరిస్తూ రాజా... ప్రధానికి ప్రత్యుత్తరం రాశారు.
- **నవంబరు 22 :** కేటాయింపుల్లో అనుసరించిన విధానాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ టెలికం శాఖకు ఆర్థికశాఖ లేఖ. ఆ విధానాలను పునఃసమీక్షించాలని సూచన. అయితే అవి కూడా తిరస్కరణకు గురయ్యాయి.
- **2010, మార్చి 31 :** స్పెక్ట్రమ్ కేటాయింపుల్లో అవకతవకలు జరిగాయన్న కాగ్.
- **నవంబరు 10 :** 2జీలో ప్రభుత్వ ఖజానాకు రూ.1.76 లక్షల కోట్ల నష్టం వాటిల్లిందంటూ కాగ్ సంచలన నివేదిక.
- **నవంబరు 14 :** మంత్రి పదవికి రాజా రాజీనామా.
- **డిశంబరు 14 :** రాజా హయాంలో కేటాయించిన లైసెన్సులు రద్దు చేయాలని సుప్రీంలో పిల్.
- **జనవరి 10 :** లైసెన్సుల రద్దుపై దాఖలైన పిటిషన్లపై సుప్రీం విచారణ. కేంద్రానికి నోటీసులు.
- **ఫిబ్రవరి 2 :** రాజా హయాంలో మంజూరు చేసిన 122 లైసెన్సులు రద్దు చేసిన సుప్రీంకోర్టు.

ఇష్టమొచ్చినట్టు కోట్లు విలువ చేసే భూముల్ని లక్షలకే కేటాయించారని, అలాగే వేలకోట్ల రూపాయలు విలువైన గనుల్ని లంచాలు, వాటాలు తీసుకోవటమో లేదా తమ ఆశ్రితులకు కేటాయించటమో జరిగిందని, ఇలాంటి ఉదాహరణలు దేశవ్యాప్తంగా అనేకం ఉన్నాయని అన్నారు. కోర్టు నిర్ణయం వల్ల... అవినీతికి పాల్పడ్డ కార్పొరేట్ల పరిస్థితి సొమ్ము పోయె, శని పట్టె రీతిలో తయారవుతుందని, దీనివల్ల భవిష్యత్తులో దేశాన్ని దోచుకునే భారీ లాలూచీలకు అడ్డుకట్ట పడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తంచేశారు.

2జీలో నష్టం రూ.1,76,000కోట్లు ఉంటుందా లేదా అనే అంశాన్ని పక్కనపెడితే లాలూచీపడి ప్రజాధనానికి భారీనష్టం కలిగించారనేది సుస్పష్టమని జేపీ అన్నారు. 2జీ స్పెక్ట్రంలో లైసెన్సుల కుంభకోణంపై లోక్‌సత్తా పదులవేల పోస్టుకార్డులతో, ప్రధానికి రూ.1 మనియార్డర్లతో ప్రచారయుద్ధం చేశాక డిసెంబర్, 2010లో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిందని, జె.ఎం లింగ్డో, ఎన్.గోపాలస్వామి, టి.ఎస్ కృష్ణమూర్తి, పి.శంకర్, జూలియో రెబీరో, అడ్మిరల్ తహిల్యాని తదితర సుప్రసిద్ధ భారతీయులు కూడా పిటిషన్‌లో భాగస్వాములుగా ఉన్నారని, ప్రశాంత్ భూషణ్ తమ తరుపున ఈ కేసును వాదించారని గుర్తుచేశారు. ■

## 2జీ అవినీతిపై సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేసింది వీరే....

- లోక్‌సత్తా డా॥ జయప్రకాష్ నారాయణ్
- మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్లు జె.ఎం.లింగ్డో, టి.ఎస్. కృష్ణమూర్తి, ఎన్.గోపాలస్వామి
- పి.శంకర్ (మాజీ సీవీసీ)
- జూలియో ఎఫ్.రిబెరో (మాజీఐపీఎస్)
- అడ్మిరల్ ఆర్. హెచ్. తహిల్యాని (మాజీ నౌకాదళాధిపతి)
- సెంటర్ ఫర్ పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ (జస్టిస్ తార్కుండే నేతృత్వంలో ఏర్పడిన సంస్థ
- టెలికం వాచ్‌డాగ్ (స్వచ్ఛంద సంస్థ)
- పి.ఆర్.గుహ (సీనియర్ జర్నలిస్టు)
- సుబ్రమణ్యం స్వామి (రాజకీయవేత్త, సామాజిక కార్యకర్త).

## అభిప్రాయ వేదిక

### సంపాదకులకు,

"లోక్‌సత్తా టైమ్స్" పత్రిక జనవరి 1-15వ పత్రికలో కలాం-కూడంకుళం-మరోకోణం చాలా చక్కని వ్యాసం ప్రచురించి నందుకు మీకు చాలా ధన్యవాదములు. నిజంగా నాయకుడు అనేవాడు ఎలా ఉండాలో చాలా చక్కగా క్లుప్తంగా ఉంది. అందులో జోసియా గిల్బర్ట్ హోలెండ్ అనే కవి రాసిన కవిత చాలా చాలా బాగుంది. నిజంగా నాయకుడు అనేవాడు ప్రజల నుండే రావాలి. కీలకమైన సమయాలతో సంయమనం పాటించి సరియైన నిర్ణయాలు తీసుకున్నవాడు నిజమైన నాయకుడు. చాలా చక్కగా ఉంది నాకు చాలా స్ఫూర్తిని కలిగించింది. అదేరకంగా తెలంగాణా మీద తెలుగుదేశం, కాంగ్రెస్ చేసిన దగాకోరు రాజకీయాన్ని చాలా చక్కగా రాసారు. ఇది ముమ్మాటికి యదార్థం. దగాచేసి, మోసం చేసి జనంతో ఆడుకుంటున్నది నగ్న సత్యం.

తెలంగాణ విషయంలో మొదటి నుండి చాలా నిబద్ధతతో వ్యవహరించిన పార్టీ ఒక్క "లోక్‌సత్తా పార్టీ"యే నని సగర్వంగా చెప్పవచ్చును. జయప్రకాష్‌నారాయణ్ గారు చెప్పినట్టు ఎక్కడి నిధులు అక్కడే చక్కగా ఖర్చుచేయగలిగితే ఏ ప్రాంతం అయినా, ఏ జిల్లా అయినా, ఏ గ్రామం అయినా అభివృద్ధి చెందుతుంది. ఆపదంలో ఆశ్చర్యం ఏముంది. ఏది ఏమయినా పత్రిక చాలా చక్కగా ఉంది. చాలా మంచి విషయాలు తెలుస్తున్నాయి. మరొక్కసారి సంపాదక వర్గానికి ధన్యవాదములు తెలియజేస్తూ...

మీ

**ఎ.దామోదర్ రావు, బొబ్బిలి**

# ఐదు రాష్ట్రాల ఎన్నికలు - జాతీయ పార్టీలకు పరీక్ష

-డి.వి.వి.యస్. వర్మ

ఐదు రాష్ట్రాలలో జరుగుతున్న ఎన్నికలు జాతీయ పార్టీలకు పరీక్షగా సాగుతున్నాయి. మణిపూర్, గోవాలలో కాంగ్రెస్ ప్రభుత్వాలుండగా, ఉత్తరాఖండ్‌లో బి.జె.పి. ప్రభుత్వం, పంజాబ్‌లో బి.జె.పి. సారధ్యంలోని యన్.డి.ఎ. ప్రభుత్వాలున్నాయి. దేశంలోనే అత్యంత పెద్ద రాష్ట్రంగా వున్న ఉత్తరప్రదేశ్ బి.యస్.పి. పాలనలో వుంది. మణిపూర్, గోవాలు అతి చిన్న రాష్ట్రాలు కావడంతో అక్కడ గెలుపు ఓటములు కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బగా పరిగణించడానికి అవకాశాలు తక్కువ. ఇక పంజాబ్ ఉత్తరాఖండ్‌లలో బి.జె.పి. లేదా యన్.డి.ఎ. తన ప్రభుత్వాలను కోల్పోయినా, ఆధిపత్యం తగ్గినా అది బి.జె.పి. భవిష్యత్తుపై ప్రభావాన్ని చూపేది అవుతుంది. ఇక ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్, బి.జె.పి.లు సాధించే విజయాలు ఆ పార్టీల భవిష్యత్తు మీద గణనీయమైన ప్రభావాన్ని చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రత్యేకించి ఉత్తరప్రదేశ్ ఎన్నికలలో కాంగ్రెస్ జయాపజయాలు భావిప్రధానిగా భావిస్తున్న రాహుల్ గాంధీకి అగ్నిపరీక్ష కానుంది.

ఈ ఎన్నికల్లో ప్రత్యేకత ఒకటి కనిపిస్తున్నది. ఈ అన్ని రాష్ట్రాలలోనూ తరతమ భేదంతో రెండు రకాల వ్యతిరేక ఓటు కనిపిస్తున్నది. కేంద్రంలో అధికారంలో వున్న యు.పి.ఎ. పాలన మీద వ్యతిరేకత ఒకటి కాగా, ఆయా రాష్ట్రాలలో అధికారంలో వున్న ప్రభుత్వాల వ్యతిరేక ఓటు మరొకటిగా వుంది. ఈ జమిలి వ్యతిరేకత ఈ ఎన్నికలకు ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. ఈ పరిస్థితి కాంగ్రెస్ పార్టీలో గుబులు పుట్టిస్తున్నది. ఎన్నికల్లో ఫలితాలు ప్రతికూలంగా వుంటే








యు.పి.ఎ. సంకీర్ణ ప్రభుత్వంలో కాంగ్రెస్ ఆధిపత్యం ప్రశ్నార్థకమవుతుంది. మరోపక్క కుల ప్రాబల్యం, ప్రాంతీయ ప్రాబల్యం గల రాజకీయంపై చేయి సాధిస్తే అది రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పెనుసవాలు అవుతుంది. ఈ ఎన్నికల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తున్న రెండు తరహాల వ్యతిరేక ఓటు ప్రభావం ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ ఫలితాల మీద విస్తృత ప్రభావం కలిగిస్తుందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

సాధారణ పరిస్థితులలో ఉత్తరాఖండ్‌లో కాంగ్రెస్ విజయం సాధించి వుండేది. ఎందుకంటే అక్కడ బి.జె.పి ప్రభుత్వ పాలన మీద, అవినీతి మీద ప్రజలు విసుగుచెంది వున్నారు. పైగా ఆ రాష్ట్రంలో ప్రతిసారి అధికారంలో వున్న పార్టీని ప్రజలు ఓడించడం ఆనవాయితీగా వుంది. కాని రెండు తరహాల వ్యతిరేక ఓటు రంగప్రవేశంతో కాంగ్రెస్ ప్రచారంలో అలాంటి ఉత్సాహం కొరవడింది. బి.జె.పి. ప్రభుత్వం మీద కాంగ్రెస్ ప్రచారం అవినీతి అస్త్రం కాగా కాంగ్రెస్ పట్ల వ్యతిరేకత కూడా అవినీతే కావడంతో కాంగ్రెస్‌కు అదనపు ప్రయోజనం సిద్ధించేలా లేదు.

పైగా బి.జె.పి. తన ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రిని మార్చింది. నిజాయితీపరునిగా పేరుపొందిన ఖండూరిని ముఖ్యమంత్రిని చేసింది. కొద్ది నెలలలోపే ఆయన లోకాయుక్త చట్టాన్ని తేవడం కేంద్రప్రభుత్వ అవినీతి మీద ప్రచారాన్ని ఒక క్రమపద్ధతిలో సాగించడంతో పరిస్థితిలో చాల మార్పు వచ్చింది. కాంగ్రెస్‌కు నల్లేరు మీద బండిలా వుంటుందనుకున్న ఉత్తరాఖండ్ ఎన్నికలు ఇప్పుడు అంత సులువుకాదని తేలింది.

పంజాబులో కాంగ్రెస్ పరిస్థితి కొంత మెరుగుగా వున్నట్టు కనిపిస్తున్నది. ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి బలమైన స్థానిక నాయకత్వం వుండడం దానికి లాభించేది అయింది. పంజాబులో కాంగ్రెస్ పార్టీ మెరుగైన ఎన్నికల ఫలితాలు సాధించే అవకాశాలున్నాయి. అయితే అక్కడ పంజాబ్ పీపుల్స్ పార్టీ కొత్తగా ఏర్పడడమే కాకుండా తృతీయ ఫ్రంటును – సి.పి.ఐ., సి.పి.యం.తో ఏర్పాటు చేసింది. ప్రస్తుతం అధికారంలో వున్న అకాలీదళ్ బాదల్ పార్టీ నుండి ఈ చీలిక వచ్చింది. ఇది కాంగ్రెస్, అకాలీదళ్ బి.జె.పి. ల విజయావకాశాలను చాలా చోట్ల దెబ్బ తీస్తుందని భావిస్తున్నా దీనిప్రభావం కాంగ్రెస్‌కు లాభించే అవకాశాలు వున్నాయని పరిశీలకులు భావిస్తున్నారు.

ఏమైనా ఉత్తరప్రదేశ్ ఎన్నికలు అత్యంత కీలకమైనవి కానున్నాయి. జాతీయ రాజకీయాలలో చాలా సమస్యలకు పరిష్కారం ఈ ఫలితాల మీద ఆధారపడి వున్నాయి. కాంగ్రెస్ పార్టీ యువనేత ఒక సంవత్సరకాలంగా ఉత్తరప్రదేశ్‌లో ప్రచారాన్ని సాగిస్తున్నారు. ఆయన దీక్షాదక్షతలకీ, ఈ ఎన్నికల ఫలితాలు కొలబద్ద అవుతుంది. 2007 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేవలం 8 శాతం ఓట్లు 22 సీట్లుతో సరిపెట్టుకుంది. ఇప్పుడు ఫలితాలు అంతకంటే బాగానే వుంటాయి. అయితే కేవలం కొంత ఓట్లు పెరగడం కొన్ని సీట్లు పెరగడం ఆ పార్టీకి ఊరటనివ్వదు. ఎందుకంటే 2009 పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఉత్తరప్రదేశ్‌లో అనూహ్యంగా 18.3 శాతం ఓట్లనీ 21 పార్లమెంటు సీట్లనీ గెల్చుకుంది. ఈ ఎన్నికలలో 95 అసెంబ్లీ స్థానాలలో (403 స్థానాలలో) అత్యధిక ఓట్లను సాధించింది.

ఇప్పుడు ఈ స్థితిని నిలబెట్టుకోవడమే కాకుండా మెరుగుపర్చుకుంటేనే కాంగ్రెస్ పార్టీ నిలదొక్కుకున్నట్లు అవుతుంది. ఈ పరిస్థితి తెచ్చుకోగలిగితే ఉత్తరప్రదేశ్‌లో ఏ ప్రభుత్వం ఏర్పడినా కాంగ్రెస్ తోడ్పాటు తప్పనిసరి అవుతుంది. అప్పుడు సమాజ్‌వాదీ పార్టీతో జతకట్టడం జాతీయ స్థాయిలో యు.పి.ఎ. మిత్రపక్షాల పొందికలో మార్పురావడం జరుగుతుంది. 2014 వరకు అస్థిరత్వం బెడదను కాంగ్రెస్ తప్పించుకోగలుగుతుంది.

ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు అటు రాజ్యసభలో కొత్తగా ఖాళీ అయ్యే స్థానాల మీద ప్రభావం చూపుతాయి. అయితే ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికలు చాలా సంక్లిష్టంగా వున్నాయి. కుల, మత, ప్రాంతీయ రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి. ఈసారి మాయావతి కొత్త రాష్ట్రాలు, కొత్త కుల సమీకరణాల ప్రయోగాలు చేస్తున్నా అవి ఆశించిన ఫలితాలనిచ్చేవిగా కన్పించడం లేదు. మెరుగైన ఫలితాలు సాధిస్తుందని భావించిన బి.జె.పి. అంతర్గత కలహాలతో వ్యూహాత్మక తప్పిదాలతో అవకాశాలను చేజార్చుకుంటున్నది. ఈసారి సమాజ్‌వాదీ పార్టీ మెరుగైన పరిస్థితిలో వుంది. ఒక కుల సమీకరణకు బదులుగా మరో కుల సమీకరణకు ఆధిపత్యం లభించే స్థితి కనిపిస్తున్నది. మొత్తంమీద ఈ ఎన్నికల ఫలితాలు దేశరాజకీయాలని ప్రభావితం చేస్తాయి. జాతీయపార్టీల భవిష్యత్తుకు పరీక్షగా నిలుస్తాయి. ■

ధాన్యం, అంతరరాష్ట్ర రవాణాపై ఆంక్షలు

# ధాన్యం అమ్ముకునే స్వేచ్ఛ కోసం ఆంక్షల్ని ఉల్లంఘిస్తాం

**అంతరరాష్ట్ర రవాణాకు అనుమతించండి లేదా అరెస్టు చెయ్యండి : ముఖ్యమంత్రికి స్వతంత్ర రైతు సంఘాల హెచ్చరిక**

- ఆంక్షల తొలగింపుకి గడువు : ఫిబ్రవరి 17
- ఎన్నిగనూరు నుంచి రైతుల పాదయాత్ర : ఫిబ్రవరి 18
- కర్నాటక రాష్ట్రంలో ధాన్యం, బియ్యం అమ్మకాలు : ఫిబ్రవరి 19



ధాన్యం, బియ్యం అంతరరాష్ట్ర రవాణా, అమ్మకాల మీద చట్ట వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక, రైతు వ్యతిరేక నిబంధనను రాష్ట్రప్రభుత్వం ఫిబ్రవరి 17,2012లోగా వెనక్కి తీసుకోవాలని, లేకుంటే వేలాదిమంది రైతులతో రాష్ట్రవ్యాప్తంగా ఆ ఆంక్షల్ని ఉల్లంఘిస్తామని జయప్రకాష్ నారాయణ్ ప్రకటించారు.

''ధాన్యం, బియ్యం రవాణాపై ప్రభుత్వ ఆంక్షలకి వ్యతిరేకంగా ఫిబ్రవరి 18వ తేదీన కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నుంచి మంత్రాలయం దాకా పాదయాత్రని చేపట్టి, మంత్రాలయం సమీపంలో మేలురకం వరిధాన్యాన్ని, బియ్యాన్ని రాష్ట్ర సరిహద్దుని బహిరంగంగా దాటించి అమ్మకానికి పెట్టి ప్రభుత్వం విధించిన అక్రమ ఆంక్షలని, ఆదేశాలని ఉల్లంఘించటం జరుగుతుంది" అని జేపీ తెలిపారు. తనతో సహా రైతులు సన్నబియ్యం సంచులతో తుంగభద్ర సరిహద్దు దాటి కర్ణాటకలోకి ప్రవేశించి బియ్యాన్ని అమ్ముతామన్నారు.

అంతరరాష్ట్ర రవాణా, అమ్మకాలపై నియంత్రణలను తొలగించకపోతే ఈ ఉద్యమం తప్పదని స్వతంత్ర రైతుసంఘాల నేతలు ముఖ్యమంత్రికి రాసిన లేఖను జేపీ మీడియాకు విడుదల చేశారు. "2002లో కేంద్రప్రభుత్వం ధాన్యం, బియ్యం అంతరరాష్ట్ర రవాణా మీద, అమ్మకాల మీద ఆంక్షలని తొలగించింది. స్వతంత్ర రైతుసంఘాల పోరాటంతో కేంద్రప్రభుత్వం బియ్యం ఎగుమతులకు అనుమతించింది. అయినా రాష్ట్రప్రభుత్వం పక్క రాష్ట్రాలకి ధాన్యం, బియ్యం అమ్మే అవకాశం లేకుండా బియ్యం రవాణా పైన, అమ్మకాలపైన అక్రమంగా ఆంక్షలు విధిస్తున్నది. ఈ కారణంగా ఆంధ్రప్రదేశ్ రైతులు పక్కనున్న కర్ణాటకతో పోలిస్తే, ప్రతి 75కిలోల బస్తా ధాన్యానికి సగటున రూ.150 నష్టపోతున్నారు. రెండేళ్ళక్రితం రూ.1100 పలికిన ధాన్యం ఇప్పుడు బస్తాకి రూ.300-350 తగ్గిపోయింది. ఇదే సమయంలో వ్యవసాయ ఖర్చులు 50శాతం పెరగగా, ధాన్యం రేటు 35శాతం తగ్గిపోయింది. ఇందుకు కేవలం ప్రభుత్వ విధానాలే కారణమన్నారు. 'పంట ఎండినా నష్టమే, పంట పండినా దండగే' అనే ఈ దారుణ పరిస్థితిలో కోటి ఎకరాలలో వరి పండించే రైతులు, కౌలుదార్లు ఆర్థికంగా నలిగిపోతున్నారన్నారు. చెప్పి మరీ మీ నిబంధనల్ని ఉల్లంఘిస్తున్నాం, చేతనైతే అరెస్టు చేసుకోండి, నిర్బంధించుకోండి' అని లేఖలో పేర్కొన్నారు. ఈ లేఖను రైతు ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసి అందజేశారు.

స్వతంత్ర రైతుసంఘాల నేతలు శంకరరెడ్డి, దశరథరామిరెడ్డి, హనుమంతరెడ్డి, నాగేంద్రనాథ్, లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు డి.వి.వి.ఎస్ వర్మ రైతు సంఘాల సమాఖ్య కార్యదర్శి పి. భాస్కరరావు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ■

# సమాచార హక్కు ప్రజలకు దక్కేనా?

## రాజకీయ పునరావాస కేంద్రంగా సమాచార కమిషన్

## పైరవీలే ప్రమాణం సిఫార్సులదే రాజ్యం

సామాన్యుల చేతికి వజ్రాయుధాన్ని అందించే సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) రాజకీయ నియామకాలతో పరిహాసం పాలవుతోంది. ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన వారికి, పార్టీ నాయకులు సిఫార్సులు చేసిన వారికి, పదవీ విరమణ పొందిన ప్రభుత్వ అధికారులకు సమాచార కమిషనర్ పదవుల్ని కట్టబెడుతూ సమాచార కమిషన్‌ను పునరావాస కేంద్రంగా మార్చారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పార్టీ కార్యకర్తలకు కార్పొరేషన్ పదవులు కట్టబెట్టినట్లుగానే కీలకమైన ఆర్‌టీఐ చట్టం కమిషనర్ పదవుల్ని కూడా ఇదే తరహాలో ఎంపిక చేయడం చర్చనీయాంశంగా మారింది. గతంలో వై.ఎస్. ప్రభుత్వం నియామకాలు జరిపిన తీరులోనే ప్రస్తుతం కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వం వ్యవహరించిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ తీరుపై సమాచార ఉద్యమకారులు

### చట్టం స్ఫూర్తికి తూట్లు పొడిచేందుకే

చట్టాన్ని తూట్లు పొడిచేందుకు ప్రభుత్వం వేసిన ఎత్తుగడలో భాగమే ఈ ఎంపిక ప్రక్రియ. రాష్ట్రవ్యాప్తంగా చట్టం మీద అవగాహన, సామాజిక స్పృహ ఉన్నవారినే నియమించాల్సిందిపోయి, సర్వీసులో ఉన్నప్పుడు చట్టాన్ని అమలు చేయని వారికి అవకాశం కల్పించారు. ముఖ్యమంత్రిపై పోటీచేసి ఓడిపోయిన వ్యక్తినే కమిషనర్‌గా నియమించారంటే చట్టంపై ఎంత గౌరవం ఉందో తెలుస్తోంది. ఇదో రాజకీయ పునరావాస కేంద్రంగా మారింది.

**– ముప్పాళ్ల సుబ్బారావు, అధ్యక్షుడు,**
**రాజమండ్రి బార్ అసోషియేషన్, సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక, వ్యవస్థాపక అధ్యక్షుడు,**




ఎంపిక చేసిన 8 మంది రాష్ట్ర సమాచార కమిషనర్లు

ఎలాంటి సంబంధం లేని పదవీ విరమణ చేసిన అధికారులను, పార్టీ కార్యకర్తలను కమిషనర్ పదవులకు ఎంపిక చేసిన తీరు వివాదాస్పదంగా మారింది. వీరిలో ఎక్కువ మంది తాజాగా చట్టం గురించి చదువుకోవాల్సి ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## చట్టం చెబుతున్నా... పట్టించుకోరా!

ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధం లేని వారినే కమిషనర్లుగా నియమించాలని సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 15(6) చెబుతున్నా... ప్రభుత్వం పట్టించుకోలేదు. రాజకీయ పార్టీలతో అధికార పార్టీతో సత్సంబంధాలున్న వారినే ఎంపిక చేసింది. సమాచార హక్కు చట్టం స్ఫూర్తికి విరుద్ధంగా కమిషనర్ పదవుల్ని అనుయాయులకు తాయిలాలుగా పంచేందుకు పూనుకుంది. ఆర్టీఐ చట్టం నిబంధనల ప్రకారం... ఈ పదవులకు ఎలాంటి విద్యార్హతలు అవసరం లేదు. ప్రజాజీవితంలో ప్రముఖులైన వారు, మంచి జ్ఞానమున్నవారు. న్యాయశాస్త్రం, శాస్త్ర సాంకేతిక, సామాజిక సేవ, జర్నలిజం, యాజమాన్య నిర్వహణ, పరిపాలనలో మంచి అనుభవం ఉన్న వారిని నియమించాలి. ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాజకీయ పార్టీలతో సంబంధాలున్న వారు, లాభ దాయకమైన పదవులు వృత్తి, వ్యాపారాలు నిర్వహించేవారు పదవులకు అనర్హులు.

## ప్రభుత్వాధికారులకు పదవులు....

దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న రాష్ట్ర సమాచార కమీషనర్ల పదువులకు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, విపక్ష నేతలతో కూడిన కమిటీ మంగళవారం 8 మందిని ఎంపిక చేసింది. ఇందులో ముగ్గరు అఖిల భారత సర్వీసు అధికారులు ఉన్నారు. విజిలెన్స్, ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టర్ జనరల్‌గా పరిచేస్తోన్న ఎం.రతన్, సైబరాబాద్ పోలీసు కమిషనర్‌గా పనిచేసి పదవీ విరమణ చేసిన ప్రభాకర్‌రెడ్డి, అటవీశాఖలో ఉన్నతాధికారిగా పదవీ విరమణ చేసిన మధుకర్ రాజ్ ఉన్నారు. ఇందులో రతన్‌కు ఏప్రిల్ దాకా సర్వీసు ఉంది. జన్నత్ హుస్సేన్ ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉండగానే సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్‌గా ఎంపిక చేయడం గతంలోనే వివాదాస్పదమైంది. దీనిపై న్యాయస్థానంలో కేసు నడుస్తోంది. ప్రభుత్వం దానిని పరిగణలోనికి తీసుకోకుండా ప్రస్తుతం పదవిలో ఉన్న రతన్‌కు సైతం ఇదే విధంగా ఎంపిక చేయడం గమనార్హం. ఆంధ్రప్రభ

### పైరవీలకే పెద్దపీట

కమిషనర్ల ఎంపికలో పైరవీలకు పెద్దపీట వేసినట్లు స్పష్టంగా అర్థమవుతోంది. ఈ ముఖ్యమంత్రి తేడా చూపుతారనుకొంటే తానేమీ భిన్నం కాదని నిరూపించుకొన్నారు. సమాచార హక్కు చట్టం కోసం పనిచేస్తున్న వారికి అవకాశం కల్పించకుండా, రాజకీయ ఒత్తిడులకు తలొగ్గి సమాచార హక్కు చట్టం గురించి తెలియని వారికే పదవుల్ని కట్టబెట్టినట్లుంది.

**–రామకృష్ణంరాజు, రాష్ట్రకన్వీనర్,**

### ప్రభుత్వం ప్రకటించిన సభ్యుల వ్యక్తిగత వివరాలివే...

- మధుకర్ రాజ్ (61), ఎస్సీ (మాల), పశ్చిమగోదావరి జిల్లా, అటవీ శాఖ మాజీ సంరక్షణాధికారిగా పనిచేసి గత నవంబరులో పదవీ విరమణ పొందారు.
- ఎస్. ప్రభాకర్ రెడ్డి (62), ఓసీ, మెదక్ జిల్లా. సైబరాబాద్ మాజీ కమిషనర్‌గా పనిచేసి పదవీ విరమణ చేశారు.
- పి. విజయబాబు (54), ఓసీ (కాపు), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రభ దినపత్రిక సంపాదకుడిగా పనిచేస్తున్నారు.
- వర్రె వెంకటేశ్వర్లు (45), బీసీ (యాదవ్), నల్గండ జిల్లా, న్యాయవాది, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు.
- లామ్ తాంతియాకుమారి(54), ఎస్సీ(మాదిగ), కృష్ణాజిల్లా, హైకోర్టు న్యాయవాది.
- ఎస్.ఇంతియాజ్ అహ్మద్ (58), మైనారిటీ, చిత్తూరు జిల్లా, 15 ఏళ్ల పాటు సీనియర్ సివిల్ జడ్జిగా పనిచేశారు.
- ముత్తంశెట్టి విజయనిర్మల (42), ఓసీ(కాపు), కృష్ణా జిల్లా, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సెనేట్ మాజీ సభ్యురాలు.
- ఎం. రతన్ (59), బీసీ(ఉప్పర), వరంగల్ జిల్లా, ప్రస్తుతం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్.

## సమాచార కమీషనర్లు - అర్హతలు, అనర్హతలు

### సమాచార హక్కు చట్టం సెక్షన్ 15 (5) (6)

రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్, రాష్ట్ర సమాచార కమీషనర్లు ప్రజా జీవనంలో సుప్రసిద్ధులై ఉండా. వారికి విశాలమైన విషయ పరిజ్ఞానం, చట్టం, శాస్త్ర సాంకేతిక రంగాలు, సామాజిక సేవ, మానేజిమెంట్, జర్నలిజం, ప్రసార మాధ్యమాలు, కార్యనిర్వాహణ, పరిపాలనలో అనుభవం ఉండాలి.

రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్ లేక రాష్ట్ర సమాచార కమీషనర్లు పార్లమెంట్ సభ్యులుగానీ, రాష్ట్రాలు లేక కేంద్ర పాలిత ప్రాంతాల శాసన సభ సభ్యులుగానీ అయి ఉండరాదు. ఆర్థికంగా లాభం చేకూరే ఏ ఇతర పదవిలోనూ ఉండరాదు. ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధం ఉండరాదు. ఏ ఇతర వ్యాపారాన్ని కానీ, వృత్తిని కానీ నిర్వహిస్తూ ఉండకూడదు.

సంపాదకు డిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న విజయబాబు ఎంపిక కోసం గుంటూరు జిల్లాకు చెందిన ఓ మంత్రి గట్టిగా పట్టుబట్టినట్లు తెలిసింది.

### రాజకీయ నేపథ్యమే....

సమాచార హక్కు చట్టం ఏర్పడినప్పటి నుంచి దాని స్ఫూర్తిని దెబ్బతీసేలా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయన్న విమర్శలకు తాజా ఎంపిక ప్రక్రియ మరింత బలం చేకూర్చుతోంది. ఎన్నికల్లో పనిచేసిన వారికి గుర్తింపుగా వివిధ పదవులు ఇచ్చిన తరహాలోనే సమాచార హక్కు చట్టం కమిషనర్ల పదవులను ప్రభుత్వం అందించిందన్న విమర్శలు వినిపిస్తోన్నాయి. ఇందులో కృష్ణా జిల్లాకు చెందిన తాంతియాకు మారి మాజీ ఉ పముఖ్యమంత్రి కోనేరు రంగారావు కుమార్తె. జిల్లా పరిషత్ సభ్యురాలిగా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన ఈమె గత అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ కోసం ప్రయత్నించి విఫలమయ్యారు. ఆర్‌టీఐ మరో సభ్యురాలు విజయనిర్మల గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీ తరపున పోటీచేసి ఓడిపోయారు. ప్రజారాజ్యం ఎమ్మెల్యేగా ఎన్నికైన అవంతి శ్రీనివాస్ బంధువు. ప్రజారాజ్యం కాంగ్రెస్‌లో విలీనమైన నేపథ్యంలో ఈమెకు కమిషనర్ పదవి దక్కినట్టు స్పష్టమవుతోంది. విజయనిర్మల కోసం చిరంజీవి గట్టిగా పట్టుబట్టినట్లు తెలిసింది. మరో కమిషనర్ వెంకటేశ్వర్లది నల్గొండ జిల్లా. ఉస్మానియా యునివర్సిటీ లో పి. హెచ్‌డి. చేసిన ఈయన ఎన్.ఎస్.యు.ఐ., యువజన కాంగ్రెస్‌లలో క్రియాశీలకంగా పని చేసిన ఇంతియాజ్ అహ్మద్ తెలుగుదేశం పార్టీ తరపున వాయల్పాడు నుంచి పోటీచేసి ఓడిపోయారు. ప్రస్తుత ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి చేతిలో రెండుసార్లు ఓడిపోయిన ఈయన కొన్ని నెలల క్రితమే కాంగ్రెస్‌లో చేరారు. ఇప్పుడు సమాచార హక్కు చట్టం కమిషనర్ పదవి లభించింది.

2005లో సమాచార కమిషన్ ఏర్పాటయ్యాక మొదట్లో ప్రధాన కమిషనర్‌తో పాటు ముగ్గురు సమాచార కమిషనర్ల నియామకం జరిగింది. ప్రధాన కమిషనర్ పదవీ విరమణ చేసిన వెంటనే సీనియర్ ఐఏఎస్ అధికారి జన్నత్ హుస్సేన్ ఆ పదవిలో నియమితులయ్యారు. గత ఏడాది నవంబరులోనే కమిషనర్ల పదవీ కాలం ముగిసినా... ఆ వెంటనే కొత్త వారి ఎంపిక జరగాల్సి ఉంది. నామినేటెడ్ పోస్టులు కావడంతో వీటి ఎంపికపై ప్రభుత్వం జాప్యం చేసింది. దీనిపై రాష్ట్ర హైకోర్టులో వ్యాజ్యం నమోదవడంతో కమిషనర్ల ఎంపిక సర్కారుకు అనివార్యమైంది. ఈ మేరకు ఎంపిక కమిటీ మంగళవారం సమావేశమై 8 మంది సభ్యులను ఎంపిక చేసింది. ఎంపిక ప్రక్రియపై సభ్యులు చంద్రబాబుగానీ, రాజనిర్సింహాగానీ మట్లాడలేదు. అంతా ఏకగ్రీవంగా జరిగిందని సీఎం కార్యాలయం ఒక ప్రకటనను, అందులో అభ్యర్థుల వివరాలను విడుదల చేసింది.

### సీఎస్‌తో సమానంగా జీతభత్యాలు

రాష్ట్ర సమాచార కమిషనర్లకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సమానమైన జీతభత్యాలు లభిస్తాయి. ప్రస్తుతం సీఎస్‌కు రూ॥80 వేల మూలవేతనం కాగా, కరవు భత్యం, ఇంటిఅద్దె భత్యం తదితరాలన్నీ కలిపి నెలకు రూ॥1.15 లక్షల వరకు లభిస్తున్నాయి. సీఎస్‌కు వర్తించే ఇతర సర్వీసు నిబంధనలు వీరికి వర్తిస్తాయి. అయిదేళ్ల పాటు లేదా 65 ఏళ్లు నిండే వరకు మాత్రమే ఈ పదవుల్లో ఉండాలి. ఇందులో పునర్నియామకాలకు వీల్లేదు. ఒకేసారి పదవిని నిర్వహించాలి. అభియోగాలు వచ్చినా, అశక్తులని తేలినా తొలగింపు అధికారం గవర్నర్‌కు మాత్రమే ఉంటుంది. ■

# ఆధ్యాత్మికతకు కొత్త అర్ధాన్నిచ్చిన స్వామి వివేకానంద

- డా॥ జయప్రకాష్ నారాయణ్

*జనవరి 12 స్వామి వివేకానంద జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రామకృష్ణ మఠం నిర్వహించిన యువజన సదస్సులో డా॥ జయప్రకాష్ నారాయణ్ ప్రసంగ పాఠాన్ని యధాతథంగా ప్రచురిస్తున్నాం.*

***స్వామి జ్ఞానదానంద మహారాజ్ జీ, స్వామీ బోధనానంద జీ, పూజ్య స్వామీజీస్.. ఇక్కడ సమావేశమైన యువతీయువకులకు.. ఈ వేళ నాకు చాలా ఆనందంగా వుంది ఈ దేశంలో కొన్ని వేలమంది విద్యార్థినీ విద్యార్థులు, యువత ఇంత క్రమశిక్షణతో, ఇంత శ్రద్ధగా, ఆసక్తిగా .. ప్రపంచంలో ఏ జాతికీ మేం తక్కువకాదు.. ఏ సాంప్రదాయం మాకంటే గొప్పదికాదుఅన్న ఆత్మవిశ్వాసంతో కూర్చున్నారంటే.. స్వామి వివేకానందుడి కలలు ఖచ్చితంగా నిజమవుతున్నాయన్న నమ్మకం ఇప్పుడు పూర్తిగా కలుగుతుంది.***

***ఎందుకు 149 సంవత్సరాల తర్వాత.. . ఆయన మరణించే 110 యేళ్ళు అయ్యింది. ఆయన జీవితకాలం మొత్తం 32 ఏళ్ళే.. ఎందుకు ఆయన్ని ఇప్పటివరకూ గుర్తుంచుకున్నాం...***

ఒక సంవత్సరంన్నరక్రితం .. అంతకుముందు ఎన్నిసార్లు వెళ్ళినా కూడా సమయం చిక్కలేదు.. ఈసారి ఖచ్చితంగా స్వామీజీ ప్రసంగించిన హాలుకి వెళ్ళాలని వెళ్ళిమరీ అక్కడ తాళాలు వేసివుంటే తెరిపించి మరీ, అక్కడ ఓ గంట సేపు కూర్చొని ఆనందం పొంది వచ్చాం. ఎందుకు మనలో ఇంత అనుభూతి.. ఎందుకు ఈ వేళ కూడా వివేకానందుడి బోధనలు గానీ..ఆయన జీవితం కానీ మనల్ని ఇంత ప్రభావితం చేస్తున్నాయి. ఎందుకు ఆయన్ని ప్రేరేపించిన రామకృష్ణ పరమహంసను కూడా మర్చిపోయి నిజానికి .. ఆ శిష్యుణ్ణి ఇంతగా గుర్తుంచుకున్నాం.. నాదృష్టిలో రెండు మౌలికమైన కారణాలు వున్నాయి.




మొట్టమొదటిది కొన్ని వేల సంవత్సరాలుగా ఈ దేశంలో ఆధ్యాత్మికత ఎప్పుడూ వస్తూనేవుంది. వివేకానందుడు కొత్తగా తీసుకురాలా ..కానీ ఆ ఆధ్యాత్మికతకే కొత్త అర్ధాన్ని తెచ్చిన మహనీయుడు ఆయన. ఆధ్యాత్మికత అంటే ఎక్కడో వున్నాడో లేడో తెలియని దేవుడ్ని గురించి ఆలోచించడం కాదు. ఇక్కడున్న మనిషినిగూర్చి అని మనకి చాలా స్పష్టంగా ప్రబోధించారు ఆయన. కాలే కడుపుకి అన్నం పెట్టకుండా దేవుణ్ని గూర్చి మాట్లాడితే ప్రయోజనం ఏముంది సోదరా అని హెచ్చరించిన వాడు ఆయన.

ఒక సందర్భంలో ఆయన అన్నాడు. ''ఒక చీమకే ఆలోచించే శక్తి వున్నట్లయితే ..దేవుణ్ని ఒక మహా చీమగా ఊహించుకుంటుంది అని. ఒక పెద్దచీమగా.. అలాగే మనిషి కూడా దేవుణ్ని నిర్మించుకున్నాడు. కానీ మనిషి జీవితాన్నే పట్టించుకోకపోతే ..ఆ ఆధ్యాత్మికత వ్యర్థం అని చాలా స్పష్టంగా ప్రబోధించాడు ఆయన. రెండోది ఆనాడు ఆత్మవిశ్వాసం సన్నగిల్లిన జాతి. కొన్ని వందల సంవత్సరాలుగా పరాయి పంచనబతుకుతూ..ఆత్మగౌరవాన్ని పోగొట్టుకుంటూ ..ఆత్మన్యూనతతో వున్నప్పుడు ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చాడు. ఆయన అమెరికా వెళ్ళినప్పుడు యే కాగితాలు సిఫార్సులు పట్టుకోలా... నిజానికి ఆయన కొన్ని నెలలముందే వెళ్ళిపోయాడు. ఎక్కడ

ఉండాలో కూడా తెలీదు తనకి. కానీ తనలో వున్న జ్ఞాన సంపద ప్రపంచానికి తానివ్వవలసిన సందేశం..మానవాళికి పనికివచ్చే బోధనలు..ఆయన్ని ప్రేరేపించినాయి. ఏనాడు కూడా రేపెట్లాగా.. నన్నెవరయినా పట్టించుకుంటారా.. నా మాటలకు విలువవుంటుందా.. ఏంచేద్దాం అన్న భయం, ఆందోళన ఆయనకు లేవు. ఈ జాతికి కూడా అదే నేర్పే ప్రయత్నం చేసాడాయన. ఆత్మవిశ్వాసంతో, ఆత్మగౌరవంతో తలెత్తుకొని ఠీవిగా బతకండి. పిరికి పందల్లాగా బతక్కండి. మీ గతం గొప్పది మీ సాంప్రదాయం గొప్పది. మీ వర్తమానంలో చాలా పొరపాట్లుండొచ్చు కానీ దాన్ని సవరించే శక్తి నీకున్నది అని మళ్ళీ ప్రబోధించాడాయన. అందుకే ఒక ఆధ్యాత్మిక యోగిగా మాత్రమే కాకుండా ఒక జాతి నిర్మాతగా, ఈ దేశ ప్రజలకీ యువతకీ ఆత్మగౌరవాన్ని ఇచ్చిన ఒక మహానేతగా, గొప్ప తాత్వికుడిగా వివేకానందుడి స్థానం భారతీయ సాంప్రదాయంలో, ప్రపంచ సాంప్రదాయంలో చిరస్థిర స్థాయిగా వుంటుంది.




ఇందాక పెద్దలిద్దరూ స్వామీజీలు చెప్పారు ఆయన బోధనల విలువ ఈవేళ మరింత ఎక్కువైందని. ఐదువేల సంవత్సరాల అవిచ్ఛిన్నమైన చరిత్ర, సాంప్రదాయం, నాగరికత మనకున్నాయి. ప్రపంచంలో అవిచ్ఛిన్నమైన చరిత్ర ఇంతకాలమున్నది ఒక్క చైనా మాత్రమే మనతో పాటు. కానీ చైనా ఒకే ఒక్క సాంప్రదాయం. ఒకే ఒక్క జాతి .. హాన్ జాతి, అత్యధికంగా. కానీ భారతీయ సాంప్రదాయంలో ఎన్నో స్రవంతులు అద్భుతంగా కలిసినాయి. 2600 సంవత్సరాల క్రితం మొట్టమొదట యూదులు ఈ దేశానికి వచ్చారు. అప్పటికే భారతీయ సాంప్రదాయం చాలా ప్రాచీనమైనది. అప్పటినుంచి ఇప్పటిదాకా యూదులు ప్రపంచంలో ఎక్కడాలేనట్లుగా ఏ రకమైన హింసకీ, వివక్షకీ గురికాకుండా హాయిగా బతకగల్గుతున్నారు. జీసస్ క్రైస్ట్ శిలువనెక్కాక 20 యేళ్ళ లోపల సెయింట్ థామస్ ఈ గడ్డమీదకి వచ్చాడు. అప్పటినుంచి ఇప్పటిదాకా సిరియన్ క్రైస్తవులు ఈ దేశంలో ఏ రకమైన హింసకీ, వివక్షకీ గురికాకుండా వున్నారు. ఈ వేళ క్రైస్తవానికి కేంద్రం అని చెప్పుకుంటున్న ఇటలీలో క్రైస్తవం అంటే తెలియని కాలంలో భారతదేశానికి ఆ మతం సాంప్రదాయం వచ్చి మిళితం అయిపోయింది. ప్రాఫెట్ మహమ్మద్ ఆయన మక్కానుండి మదీనా దాకా చేసిన ఆ ప్రయాణం 620 సంవత్సరంలో ఎ.డి అదయ్యాక 90 యేళ్ళ లోపలనే ఈ దేశంలోకి ఇస్లామ్ వచ్చింది. ఒక మతంగా రాలా.. నిజానికి ఇస్లాం మొదటగా ఈ దేశంలోకి వచ్చింది 712 లో.. సింధ్ ప్రాంతానికి వచ్చింది. మనకు అరేబియాతో గొప్ప వాణిజ్యం ఉండేది ఆ రోజుల్లో.. కానీ సముద్రపు దొంగలు ఆ వాణిజ్యాన్ని అడ్డుకోవడంతో అక్కడి ఖలీఫా పంపించాడు ఓ కుర్రాడ్ని ఖాసీం అనే ఒక కుర్రాడ్ని .. అతనొచ్చి సింధ్‌ని ఆక్రమించి అక్కడ వాణిజ్యానికి, వ్యాపారానికి ఇబ్బంది లేకుండా చేసాడు.

అప్పటినుండి ఇప్పటిదాకా ఇస్లాం ఏ అడ్డంకులూ లేకుండా ఏ వివక్షకీ గురికాకుండా ఈ దేశంలో బతకగల్గింది. ప్రపంచంలో ఇన్ని సాంప్రదాయాల్ని ఇంత అవలీలగా ఇముడ్చుకుంటూ, అదే సమయంలో తన సాంప్రదాయాన్ని పోగొట్టకుండా ఇతరులనుంచి మంచిని స్వీకరించి తన ఔన్నత్యాన్ని కాపాడుకుంటూ ఆత్మవిశ్వాసంతో బతికిన జాతి మరొక్కటి లేదు. అందుకే తెచ్చిపెట్టుకున్న గౌరవంకాదు ... నిజమైన ఆత్మగౌరవంతో గుండెలోతుల్లోంచి వచ్చిన ఆత్మగౌరవంతో తలెత్తుకు బతకొచ్చు... బతకాలి.. అదే వివేకానందుడు మళ్ళీ మళ్ళీ చెప్పాడు. అలాగే జాతి నిర్మాణాన్ని మీరు చూసినట్టయితే.. అసాధారణమైన ప్రయోగాలు మనం

చేయగలిగాం.. ఇది సామాన్యమైన విషయం కాదు.. ఇటలీలో కేవలం తొమ్మిది రాజ్యాలు వుండేవి ఒకప్పుడు. 19 వ శతాబ్దంలో.. అందరూ ఒకే జాతి, ఒకే వంటిరంగు, ఒకే మతం, ఒకే భాష, ఒకే చరిత్ర, ఒకే సాహిత్యం, ఒకే సాంప్రదాయం. కానీ 23 సంవత్సరాల కఠోరమైన దీక్ష అవసరం అయింది ఆ 9 ఇటాలియన్ భాషలు మాట్లాడే రాజ్యాలను కలపడానికి. 1848 నుండి 1871. కింగ్ లియోపార్డ్ 2, గారిబాల్డీ, మాజినీ పోరాటం చేస్తే సాధ్యం అయ్యింది. జర్మనీలో 39 రాజ్యాలుండేవి. మళ్ళీ ఒకటే భాష ఒకటే వంటిరంగు, ఒకటే జాతి, ఒకటే మతం. ఒక బవేరా లో మాత్రం కాథలిక్స్ వుండేవారు. ఇప్పటికీ వున్నారు మిగతా అంతా ప్రొటెస్టెంట్స్ .. అంతా క్రైస్తవమే. ఒకే సాంప్రదాయం. ఒకే చరిత్ర. కానీ తొమ్మిది సంవత్సరాల రక్తపాతంతో మాత్రమే ఆ దేశంలో ఐక్యత సాధ్యం అయ్యింది. బిస్మార్క్ అన్నాడు బ్లడ్ అండ్ ఆయిల్ అని. ఒక్కసారి ఈ దేశంలో ఆధునిక భారత చరిత్రను గమనించండి. 540కి పైగా సంస్థానాలు. ఎన్నికులాలు, ఎన్నిమతాలు, ఎన్ని భాషలు, ఎన్ని ప్రాంతాలు, ఎన్ని సాంప్రదాయాలు, ఎన్ని జాతులు, ఎన్ని నాగరికతలున్నాయో లెక్కకి చెప్పడానికి కూడా లేదు. ఈ మొత్తాన్నీ కేవలం 15 మాసాల కాలంలో .. ఒక్క తుపాకీ తూటా కూడా పేల్చకుండా ... ఒక్క హైద్రాబాద్ సంస్థానానికి మాత్రమే తుపాకీ తూటాలు పేల్చారు. అక్కడ కూడా ఐదుగురు మాత్రమే మరణించారు. ఒక్క తుపాకీతూటా పేల్చకుండా ఈ జాతిని మనం ఏకం చేయగలిగాం. ప్రపంచ చరిత్రలో అసాధారణమైన విజయమిది. మనం ఎంతసేపటికీ మన బాధల్నీ, కష్టాల్నీ తలచుకొని కన్నీళ్ళు కారుస్తున్నాం తప్ప ఈ జాతి ఎంత సాధించిందో మరెంత సాధించగలదో దాన్ని గుర్తుంచుకోవడం లేదు. వివేకానందుడు చెప్పింది కన్నీళ్ళు కార్చమని కాదు, సమస్యలను ధైర్యంగా ఎదొర్కొండని. పిరికిపందల్లా పారిపొమ్మనికాదు. ప్రపంచ చరిత్రలో ఇంత అలవోకగా ఓ జాతి నిర్మాణం ఎక్కడా జరగలేదు. హింసలేకుండా ద్వేషం లేకుండా, అందరికీ అవకాశాలు కల్పిస్తూ, అందర్నీ ఇముడ్చుకుంటూ.. మన దక్షిణాన వున్న శ్రీలంకలో రెండు భాషలున్నాయి సింహళ తమిళం. 40 ఏళ్ళపాటు నరమేధం జరిగింది ఆ దేశంలో పదుల వేలమంది చనిపోయారు.. ఇప్పుడిప్పుడే కూడగట్టుకుంటున్నారు. మనతో విడిపోయిన పాకిస్థాన్‌లో రెండు దేశాలుంటే రెండు భాగాలుంటే రెండు భాషలుంటే ప్రధానంగా ఆ రెండు భాషలకీ బెంగాలీకీ పంజాబీకీ పడక ఆ దేశం పాతికేళ్ళు నిండకుండా ముక్కలయ్యింది. బెల్జియం గోచిపాతంత దేశం. చాలా చిన్నదేశం. మన రాష్ట్రంలో రెండుమూడు జిల్లాలకు సమానం. అంతే. అక్కడ రెండు భాషలున్నాయి. ఫ్లెమిష్ వాళ్ళ భాషవేరు బాలూన్స్ భాష వేరు. డచ్ మాట్లాడేవాళ్ళు కొందరు, జర్మన్ మాట్లాడే వాళ్లు కొందరు,



ఫ్రెంచ్ మాట్లాడే వాళ్ళు కొందరు. ఆ ఇద్దరికీ పడక ఆ దేశంలో రెండేళ్ళగా ప్రభుత్వ నిర్మాణం సాధ్యం కావడం లేదు. యుగోస్లేవియాలో చాలా భాషలుండేవి కలసి. కానీ గత 15 ఏళ్ళగా ఎన్ని ముక్కలయ్యాయో మనం చెప్పడానికి కూడా గుర్తులేదు.. నేను గభాల్న చెప్పాలంటే తడుముకోవాల్సివస్తుంది ఏయే దేశాలుగా ముక్కలయ్యాయో ఇవ్వాళ అని.

కెనడాలో బాగా అభివృద్ధి చెందిన దేశంలో రెండే రెండు భాషలు. ఒకే ఒక రాష్ట్రం లో క్విబెక్‌లో ఫ్రెంచ్ మాట్లాడే వాళ్ళు వున్నారు. వాళ్ళకీ, మిగతావాళ్ళకి పడక దేశం ఎప్పుడు ముక్కలవుతుందో అర్థం కావడం లేదు. అలాంటిది ప్రపంచ చరిత్రలో ఎప్పుడూ లేనట్లుగా 22 భాషల్ని ఏకం చేసి అన్ని భాషల వాళ్ళూ కలసి మాట్లాడుకొని సహజీవనం చేసే అవకాశాన్ని ఈ జాతి మనకు కల్పించింది. ఈ గొప్ప సాంప్రదాయం వల్ల ఆధునిక జాతి నిర్మాణం వల్ల. పూజ్య

స్వామీజీని నేను ఈ సభకు ముందు అడిగాను .. మీరు ఎక్కడ పెరిగారు అని.. ఒక్కసారి ఈ ఆశ్రమంలో ప్రవేశించాక మాకు ప్రాంతాలు లేవు, భాషలు లేవు, లోకమంతా సుఖంగా వుండాలని కోరుకునే వారికి ఏలాంటి భేదాలు లేవు అన్నారు. ఇది భారతీయ జాతీయతకి అద్భుతమైన చిహ్నం.

Nowhere in the world can we see so many languages co-existing with dignity and equality without any bitterness. It's unprecedented. We are so use to it, we do not understand how wonderful it is .. how remarkable it is .. how exceptional it is. We must learn to judge this.

రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఒక గొప్ప ఫెడరల్ వ్యవస్థని కేవలం ఒక కేంద్రీకృతమైన ప్రభుత్వమే కాకుండా బలమైన రాష్ట్రాలు, ఆ రాష్ట్రాలకు అధికారాలు, ఆత్మగౌరవం వుండే రీతిన నిర్మాణం చేసిన దేశం మరొకటి లేదు. ఆత్మగౌరవానికి గతంలోనే కాదు వర్తమానంలో కూడా ఎన్నో కారణాలున్నాయి. సమస్యలు లేవా..? ఖచ్చితంగా వున్నాయి.. నిస్సందేహంగా వున్నాయి. కానీ స్వామీజీ చెప్పినట్లుగా Strength and fearlessness. పిరికిపందలతో జాతి నిర్మాణం చేయలేము సమస్యను ఎదుర్కొనలేము. బలహీనులతో, అర్భకులతో దేశాన్ని బతికించలేము.. బలం కావాలి. మానసిక బలం కావాలి, శారీరక బలం కావాలి. ధైర్యం కావాలి, గుండె దిటవు కావాలి. ఏ సమస్యనైనా అవలీలగా ఎదుర్కొనగలిగే స్థయిర్యం కావాలి. చాతుర్యం కావాలి. దేవుడా దేవుడా అని గాల్లో దీపం పెట్టి పూజచేస్తే దేవుడు క్షమించడు .. దేవుడు రక్షించడు. వివేకానందుడు మళ్ళీ మళ్ళీ జీవితమంతా చెప్పిందదే.. దేవుడి గురించి పెద్దగా మాట్లాడడు ఆయన. జీవితంలో ఆయన మనిషిని గూర్చి మాట్లాడాడు. ఈ జాతిని గూర్చి మాట్లాడాడు. ఆత్మస్థర్యాన్ని గూర్చి మాట్లాడాడు.. నామటుకు నాకు దేవుడున్నాడో లేదో తెలియదు.. కానీ పాపం మాత్రం వుందని నమ్ముతున్నాను. రెండు పెద్ద పాపాలున్నాయి... ఒకటి Unfulfilled potential. దేవుడు లేదా ప్రకృతి ప్రతి బిడ్డకీ పుట్టుకతో అసమానమైన ప్రతిభాపాటవాల్ని ప్రసాదించింది. కానీ ఆ బిడ్డకున్న ప్రతిభాపాటవాల్ని వికసించే అవకాశం సమాజం ఇవ్వకపోతే అంతకంటే పాపం మరొకటిలేదు. Unfulfilled potential. ఈ దేశంలో ఈ నాటికి కూడా ... ఇక్కడ ఇంతమంది ఇంత ఉత్సాహంగా ఆత్మస్థయిర్యంతో వేలాది యువత పాలుపంచుకుంటుంటే, లక్షల మంది కేవలం వారు పుట్టిన తల్లి గర్భం కారణంగా, తల్లిదండ్రులకి డబ్బులేని కారణంగా చదువు లేని కారణంగా వారిలో తెలివితేటలుండి అవి వికసించే అవకాశం లేక, పుట్టిన కులం వల్లనో, కుటుంబం వల్లనో ... ఎందుకీ గడ్డమీద పుట్టించావు దేవుడా అని ప్రతిరోజూ ఆక్రోశిస్తున్నారు.. వివేకానందుడు మళ్ళీ మళ్ళీ చెప్పింది అదే. కాలేకడుపుకి అన్నం పెట్టకుండా, ఎక్కడో దూరంగా వున్న నిరుపేదకి జీవితంలో ఆనందాన్ని పంచకుండా దేవుడ్ని గూర్చి మాట్లాడే అర్హత నీకు లేదు అని అన్నాడు.. మానవసేవే మాధవ సేవ అని మళ్ళీ మళ్ళీ చెప్పాడు.. ఈ లక్షల మందికి ఎదిగే అవకాశాల్ని కల్పించకపోతే .. ఏ కులంలో, ఏ కుటుంబంలో పుట్టినా, తల్లిదండ్రులకు డబ్బున్నా లేకపోయినా.. ఏ తల్లి గర్భాన పుట్టినా...నేను ఈ దేశంలో అందరితో సమానంగా ఎదగగలను, ఎవరితోనైనాపోటీ పడగలను, నాకున్నజ్ఞాన సంపదను పదిమందికి పంచగలను, పదిమంది కష్టాలు తీర్చగలను, పదిమంది సుఖాలను పెంచగలను అనే విశ్వాసాన్ని ప్రతి బిడ్డకూ కల్గించకపోయినట్లయితే వివేకానందుడికి మనం వారసులం కాజాలం.

రెండో మహాపాపం.. Avoidable suffering. నివారించలేనటువంటి బాధలు ఎన్నో వున్నాయి .. పుట్టిన ప్రతి మనిషికీ .. పూజ్య రామకృష్ణ పరమహంస దగ్గరనుండి వివేకానంద దాకా.. పుట్టిన ప్రతి జీవికి మరణం తధ్యం మహావృక్షాలకు కూడా. అన్నిటికంటే ప్రాచీనమైన వృక్షం 4800 సంవత్సరాలని చెపుతారు.. ఎంతకాలం ఉండదు కదా .. 4900 ఉండదు కదా.. కాబట్టి మరణం తథ్యం, దాన్ని ఎవరూ ఆపలేము. మరణంతోపాటు జర తధ్యం .. ముసలి వయస్సు తధ్యం..దాంతో పాటు కొంచెం శరీరం బలహీనపడటం తథ్యం అలాగే కొన్ని జబ్బులు నివారించలేనివి .. కాపాడలేనివి ఇప్పటికీ వున్నాయి, అవి రాకూడదని కోరుకోవాలి. ప్రస్తుతానికి అంతకంటే ఏమీ చేయలేము. ఇవి మినహాయిస్తే నివారించలేని క్లేశాలు ఇక లేవు. అయినా ఈ దేశంలో ఆ క్లేశాలకు గురి అవుతున్నారు..పదేళ్ళ క్రితందాకా ఈ దేశంలో రోజుకు 1000 మంది పోలియోవ్యాధికి గురయ్యారు. రోజుకు వెయ్యిమంది. పోలియో వచ్చాక, పక్షవాతం వున్న వాళ్ళకి సానుభూతి చూపెట్టడం కాదు కావాల్సింది.. రాకూడని క్లేశం ఎందుకు

రావాలి? ఈ జాతిలో ఈ వేళ, లక్షల మంది కంటి చూపు కోల్పోతున్నారు. పూర్తిగా నివారించదగ్గ కారణాలవల్ల.. ప్రతియేడాది మన రాష్ట్రంలోనే 20 వేల మంది పసిపాపలు .. ఈ దేశం మొత్తం మీద 2 లక్షల మంది పసిపాపలు పుట్టకతో నివారించదగ్గ అంగవైకల్యానికి గురౌతున్నారు. తల్లి గర్భంలో పిండం వుండగా వచ్చే కొన్ని వ్యాధులు మనం ఆపగల్గినా ఆపలేకపోవడం చేత. ఇంతకంటే మహాపాపం మరొకటి లేదు. అందుకే భారతీయ సాంప్రదాయంలో వినూత్నంగా అయినా ఈ రామకృష్ణ మిషన్ ఏర్పాటు చేసిన కారణం అది. ఆధ్యాత్మికతను మానవసేవతో సంధానించకపోయినట్లయితే దానికి అర్ధం లేదన్న స్పష్టమైన అవగాహనతో ఆయన ఒక వినూత్న ప్రయోగాన్ని ఈ గడ్డమీద చేశారు. అందుకే మనమంతా ఇక్కడ కూర్చున్నాం.. ఈ నేపథ్యంలో వివేకానందుడి బోధనల్ని ఈ వేళ మనం ఆకళింపు చేసుకోవాలి, దాని నుండి స్ఫూర్తిని పొందాలి అంటే ప్రతి బిడ్డకీ అవకాశాలు.. కులాన్ని, మతాన్ని, భాషని, ప్రాంతాన్ని పక్కన పెట్టి నిజంగా జాతి ఐక్యత .. ఆ మాటకొస్తే జాతీయతని కూడా పక్కన పెట్టి ... పాకిస్థాన్ వాడో, అమెరికా వాడో, నైజీరియా వాడో మనకు శత్రువు కానక్కర్లేదు. అలాంటప్పుడు మన కులం ఏమిటి? మతం ఏమిటి? భాష ఏమిటి? ఇంత అపారమైన విశ్వంలో అసలు మన పాలపుంతను చూడాలంటే మనకు తెలియదు. విశ్వాన్ని చూస్తే పాలపుంత ఎక్కడుందో అర్ధం కాదు.. వేల కోట్ల నక్షత్ర రాశుల్లో మన పాలపుంత ఒక్కటి. దాన్లో వేలకోట్ల నక్షత్రాల్లో మన సూర్యుడొక్కటి. ఆ సూర్యుడి చుట్టూ వున్న ఎనిమిది గ్రహాల్లో ఒకానొక చిన్న గ్రహం భూమి.. బిక్కుబిక్కుమంటూ వున్నది.. ఆ భూమ్మీద మీరు దుర్భిణీ వేసి చూసినా కూడా భారతదేశం, ఆంధ్రప్రదేశ్, అందులో హైదరాబాద్ కన్పించవు. దానికి ఈ కులమెందుకు? ఈ మతమెందుకు? ఈ ప్రాంతమెందుకు? ఈ అహంకారమెందుకు? 70 వేల సంవత్సరాల క్రితం మౌంట్ టోబా అని ఇండోనేషియాలో ఓ అగ్ని పర్వతం బద్దలై మానవజాతి దాదాపుగా పూర్తిగా అంతరించిపోయింది. కేవలం మూడువేల మంది మనుషులు మిగిలారని అంచనా. మొత్తం అన్ని ఖండాల్లో కలిపి, అన్ని రంగుల వాళ్ళూ కలిపి మూడు వేలమంది మిగిలారు. మనమంతా ప్రపంచంలో ఎక్కడున్నా సరే ఎస్కిమోలు దగ్గరనుంచి భారతీయుల దాకా అమెరికా వాళ్ళ దగ్గరనుంచి ఆఫ్రికన్స్ దాకా .. ఆ మూడువేల మంది సంతతే మనం. ఈవేళ లేనటువంటి విభజనలు సృష్టించుకొని, మనిషి ఆనందాన్ని పెంచేది పోయి, మన శక్తిని మరింత విస్తరించేదిపోయి, మనల్ని మనం సంకుచితం చేసుకొని ఆత్మన్యూనతకి గురౌతున్నాం. చాలా కళాశాలల్లో యువత ఈ వేళ ఈ అర్థం పర్ధం లేనటువంటి వివక్షలకు గురైపోయి, కులమో,మతమో, భాషో, ప్రాంతమో అనుకొని మనిషికీ మనిషికీ మధ్య అకారణమైన ద్వేషాలు నిర్మించుకొని ఈ జాతిని నిర్వీర్యం చేస్తున్నారు. ఈ కులాన్ని, ఈ మతాన్ని, ఈ భాష, ప్రాంతం కారణంగా వచ్చే అంతరాల్ని తొలగించకుండా జాతి నిర్మాణం చేయలేము. వివేకానందుడి స్మృతికి అంజలి ఘటించే అర్హత కోల్పోతాం.

ఎన్నో సమస్యలు మన చుట్టూ వున్నాయి, అవినీతి వుంది, బీదరికం వుంది, నివారించదగ్గ కష్టాలున్నాయి .. కానీ వాటిని తొలగించేటటువంటి శక్తి సామర్థ్యాలు మనకున్నాయి. వివేకానందుడి కాలంలో కూడా లేని సాంకేతిక సంపద మనకివ్వాళ వుంది. అప్పుడు ఊహించడానికి కూడా సాధ్యం కాని వనరులు మనకున్నాయి ఈ వేళ. కాబట్టి ఈనాడు ఆత్మవిశ్వాసంతో వీటిని ఎదుర్కోవాలి తప్ప ఆత్మన్యూనతతో కన్నీళ్ళు కారిస్తే లాభం లేదు. అయితే ఈ సమస్యలు ఎదుర్కోవాలి, పరిష్కరించాలీ అంటే.. కేవలం పుస్తక పరిజ్ఞానం చాలదు.. మేనేజ్‌మెంట్ స్కూల్స్‌లోనో కాలేజీల్లోనో పుస్తకాలు బట్టీపట్టి ర్యాంకులు మార్కులు తెచ్చుకుంటే ఏం ప్రయోజనం లేదు.. అవి వద్దని నేను అనటంలేదు..కానీ దానివల్ల ఏం ప్రయోజనం లేదు.. ఐన్‌స్టీన్‌ని ప్రపంచంలో ఎవ్వరూ నీకు ర్యాంకు ఎంత వచ్చిందని అడగలేదు.. It is inconsequential .. ఏ డిగ్రీ వుందని చెప్పి ఎవర్నీ అడగరు.. అక్కడ కూర్చున్న అరవిందరావు గారినో ఇక్కడున్న స్వామీజీలనో, మమ్మల్ని ఎవర్నీ కూడా డిగ్రీ కాగితం చూపించమని అడగలా..అడిగితే లేదిప్పుడు.. మీరు నమ్మాల్సిందే తప్ప నాకు డిగ్రీ వుందని చెప్పడానికి రుజువు కూడా లేదు. ఏం కావాలి అంటే సమాజానికి పనికి వచ్చే పరిష్కారాలని సాధించగలమా? మనకున్న జ్ఞానాన్ని అవగాహనని అసాధ్యం అనుకున్న సమస్యల పరిష్కారానికి ఉపయోగించగలమా? 2500 యేళ్ళ క్రితం అర్కిమెడిస్‌ని ఎవరో అడిగారు.. మీరు ప్రపంచంలోనే గొప్ప శాస్త్రవేత్త కదా, భూమిని కదిలించగలరా.. అని అర్కిమెడిస్ చెప్పాడు తప్పకుండా కదిలిస్తాను, Give me a place to stand on and give me a long enough lever... నిలబడటానికి స్థలాన్ని ఇవ్వు .. పొడుగాటి తులాదండాన్ని

ఇవ్వు అని. ఒక పెద్ద బండరాయిని కదిలించాలని అంటే .. ఎంతో ఆవేశం వున్నవాడో, ఆలోచన లేనివాడో అమాంతం తలకాయతో బండరాయిని గుద్దుతాడు.. తల పగులుతుంది కాని రాయి కదలదు. అంత ఆవేశం లేనివాడు, ఆలోచన కూడా అంతగా లేనివాడయితే పోయి వట్టిచేతులతో ఎత్తే ప్రయత్నం చేస్తాడు. చెమటపడుతుంది, బలహీనమవుతాడు, చేతులు కాళ్ళు నొప్పెడతాయి.. సుష్కించిపోతాడు శోష వస్తుంది, పడిపోతాడు. రాయి మాత్రం కదలదు. అదే జ్ఞానసంపద వున్నవాడు.. జ్ఞానాన్ని ఉపయోగించడం తెలిసినవాడయితే పొడుగాటి గడ్డపారను తీసుకొస్తాడు లేదా ఆడపిల్ల తీసుకువస్తుంది. తీసుకెళ్ళి చిన్న గులకరాయిని తీసుకుంటుంది, ఆ గడ్డపారను బండరాయి కింద పెడుతుంది. గులకరాయిని ఆధారంగా పెట్టి పరిమితమైన కండరశక్తి తో రెండవ పక్కన వంచితే ఎంత పెద్ద బండరాయి అయినా ఖచ్చితంగా కదిలి తీరుతుంది. జ్ఞానాన్ని పనికొచ్చే సాధనంగా మార్చకపోతే జనహితాన్ని కోరేవిధంగా దాన్ని పెంచేవిధంగా మన ఆలోచనల్ని ఉపయోగించుకోలేకపోతే నిరర్ధకం. వివేకానందుడి కంటే బహుశా పండితులు చాలా మంది ఉండి వుండొచ్చు. మన వేల సంవత్సరాల ప్రస్థానంలో భారతీయ సాంప్రదాయంలో మహాపండితులు ఎందరో వుండివుండొచ్చు. ఎందుకని వివేకానందుడు జాతిని ఇంత జాగృతం చేశాడు? ఎందుకని జాతి ఐక్యతకి దోహదం చేశాడు? ఎందుకని జాతీయతకి పునాదులు పెట్టగలిగాడు? ఆయన జ్ఞానాన్ని మనిషి సమస్యల పరిష్కారం కోసం ఏలా వినియోగించాలో చూపెట్టాడు కాబట్టి. దాన్నోక లీవర్‌గా .. తులాదండంగా ఉపయోగించాడు కాబట్టి.. మన మస్తిష్కాల్లో ఆలోచనలు పెంచాడు కాబట్టి. ఆయన మరణించి 110 ఏళ్ళయినా ఇప్పటికీ కూడా మన జీవితాల్లో ఆయన ఆలోచన ప్రభావం బలంగా వుంది కాబట్టి. జ్ఞానసంపదని సమాజానికి పనికివచ్చే విధంగా మలచలేకపోతే అదికేవలం శుష్కమైన పండితులకి పనికివచ్చేది తప్ప ఈ సమాజంలో సామాన్యుల కోసం పనికి వచ్చేది కాదు. జాతి నిర్మాణం కోసం ఉపకరించేది కాదు. అందుకే నాకు తెలిసి అవినీతిని గూర్చి మీలో చాలా ఆందోళనగా వుందని. భయపడకండి.. ఖచ్చితంగా అవినీతిని ఈ దేశంలో అనతికాలంలో మనం అంతం చేయగలం, మన మనస్సుల్లో సంకల్పం ఉన్నట్లయితే. ఒకప్పుడు టెలిఫోన్ కావాలంటే లంచం ఇవ్వకుండా ఫోన్ వచ్చేదికాదు. ఇవాళ్టి లెక్కల్లో లక్షరూపాయలు డిపాజిట్ కట్టి చాలాకాలం వేచివుండాల్సివచ్చేది. ఇక్కడి పెద్దలను అడగండి. ఆతర్వాత ఫోన్ ఇంట్లో పెట్టాలంటే లంచం ఇవ్వాలి, ఇల్లు మారితే ఫోన్ మార్చాలంటే లంచం ఇవ్వాలి, ఫోన్ చెడిపోతే బాగుచేయాలంటే లంచం ఇవ్వాలి. ఇవ్వాళ మీలో మొబైల్ ఫోన్లు ఎంతమంది దగ్గర ఉన్నాయో ఒక్కసారి చేతులెత్తండి. ఒక్కరయినా లంచం ఇచ్చారా? అంటే అంతా మహాత్ములయిపోయారా అందరూ? అవినీతి పెరిగిందని బాధపడ్తున్నాం. పెరిగినమాట వాస్తవం. కొన్ని రంగాల్లో. కానీ అవినీతిని తగ్గించాం కూడా, తగ్గించగలం కూడా. ఈ జాతికి ఆ శక్తి వుంది. భారతీయులు దద్దమ్మలు కాదు. భారతీయులు దొంగలూ కాదు. ఆత్మన్యూనతను విడనాడండి. అవినీతిపై పోరాటం పేరుతో ఆత్మన్యూనతను పెంచుకోవద్దు. భారతీయ ప్రజల్లో అవినీతి లేదు. ఎన్నో దేశాల్లో కొన్ని డబ్బులు చిన్న చిన్న ప్యాకెట్స్‌లో పెట్టి స్కూళ్ళల్లో, ఆశ్రమాల్లో, ఆఫీసుల్లో, హాస్పటల్స్‌లో ఎన్నో చోట్ల పెట్టి చిన్న అడ్రస్‌లు పెట్టారు ఈ డబ్బుదొరికితే ఎవ్వరికి ఇవ్వాలో. భారతదేశంలో సామాన్యులు, రిక్షాకార్మికులు, రెక్కాడితేగాని డొక్కాడనివాళ్ళు, విద్యార్థులు, దిగువ మధ్యతరగతి కుటుంబీకులు, నిరుపేదలు నూటికి 85 మంది ఆ డబ్బుసంచులని చాలా భద్రంగా ఆ అడ్రస్‌కు తిరిగి చేర్చారు.. ప్రపంచంలో ఎవరికీ తీసిపోకుండా.

అవినీతి ఉన్న కారణం భారతీయులు దుర్మార్గులు కావడం వల్ల కాదు. అవినీతి ఉన్న కారణం భారతీయుల్లో ఉన్న నీతిని పెంచడం కోసం వ్యవస్థ లేకపోవడం చేత, దాన్ని కాపాడే వ్యవస్థ లేకపోవడం చేత, కొద్దిమందిలో వున్న అవినీతిని మనం త్వరితంగా అంతం చేసి శిక్షించలేకపోవడం చేత. చాలా స్పష్టంగా మనకు అర్థం కావాలి. కాబట్టి అవినీతిని కూడా మనం అంతం చేయగలం. ఎన్నో రంగాల్లో విజయాలు సాధించినట్లుగా ఆత్మవిశ్వాసంతో, విజ్ఞతతో, విచక్షణతో పోరాడినట్లయితే.

చివరగా.. వ్యక్తికి సమాజానికి మధ్య సంబంధం మనం అన్వేషించకపోతే జీవితం నిస్సారం అవుతుంది. తన జీవితం అంతా వివేకానందుడు ప్రబోధించింది అదే. ఐన్‌స్టీన్ ఒక సందర్భంలో చెప్పాడు ... 20th century is characterized by the perfection of means and confusion of ends. సాధనలో పరిపూర్ణత్వాన్ని సాధించాం.. లక్ష్యాలు మర్చిపోయాం. పుస్తకాలను బట్టీపట్టి మార్కులు తీసుకోవడంలో ఫస్ట్.. ఆ జ్ఞానం ఎందుకో తెలియదు.. నానాగడ్డితిని, నానాతంటాలు పడి

ప్రమోషన్ తెచ్చుకోవడంలో ఫస్ట్. ఆ ఉద్యోగం వచ్చాక ఏం చేయాలో తెలియదు. కోట్లు ఖర్చుపెట్టి ఓట్లు కొనేసి, అన్ని అబద్ధాలు చెప్పి, రాత్రింబవళ్ళు హంగామా చేసి, అధికారంలోకి వచ్చాక ఎందుకయ్యా అధికారం అంటే ఈ ప్రశ్న అడుగుతున్నావేమిటయ్యా? ఇప్పటిదాకా ఆలోచన తట్టలేదు. లక్ష్యాలు మరిచిపోయిన సాధన పనికిరాదు. సమాజ హితాన్ని కోరని వ్యక్తిఔన్నత్యం అనవసరం. వ్యక్తి ఔన్నత్యం కావాలి.. కానీ వ్యక్తిని, సమాజాన్ని విడిగా చూసినట్లయితే ఆ సమాజానికి వ్యక్తికి అపారమైన హాని జరుగుతుంది.ఒక హిబ్రూ రుషి అన్నాడు. If I am not for myself than who is? నాకోసం నేను పోరాడకపోతే మరి ఎవరు పోరాడతారు? మీ కల నెరవేర్చుకోవడం కోసం, మీ ఆశ నెరవేర్చుకోవడం కోసం, మీరు ఉన్నతులుగా ఎదగడం కోసం మీరు పోరాడకపోతే ఇంకెవరు పోరాడతారు? ఖచ్చితంగా పోరాడాలి.. ధైర్యంగా పోరాడాలి.. నిజాయితీగా పోరాడాలి..

అసలు నేను నాకోసం మాత్రమే బతికితే.. అసలు నేనంటే ఏమిటి.. నాకూ మనకూ మధ్య సంబంధం ఏమిటి? If not now,when? ఇప్పుడు కాకపోతే ఎప్పుడు? అదే వివేకానందుడు మళ్ళీ మళ్ళీ ప్రశ్నించాడు. పెద్దగా దీనికోసం త్యాగాలు అక్కర్లేదు. నిజానికి వివేకానందుడు లాంటివాళ్ళ అక్కరలేదు. ఇక్కడ మనం ఉన్నాం దోమలగూడాలో. ఎందుకు ఆ పేరు వచ్చిందో తెలియదు. బాగా దోమలు ఉన్నాయనిచెప్పి అనుకుంటాన్నేను. ఆ రోజుల్లోనే. మీరు మేనేజ్‌మెంట్ పూర్తిచేసిన తర్వాత ఎన్ని కోట్లు సంపాదించినా ఎంత పెద్ద ఉద్యోగం చేసినా, ఎంత పెద్ద వ్యాపారం చేసినా నిజాయితీగా చేసి విజయం సాధించినా.. అతనెవడో మూర్ఖుడు ఒక పెద్ద ఇల్లు కట్టుకున్నాడని చెప్తారు. అంతకంటే వేరే అవసరం లేనట్లుగా. అలా కట్టుకున్నా, బంగారు మేడ కట్టుకున్నా .. హుస్సేన్‌సాగర్‌లో వుండే దోమలు ఆ పక్కింటి పోరగాణ్ణి పూరిగుడిసెలో కుట్టి మనింట్లోకీ ప్రవేశిస్తాయి. మనల్నీ కుడతాయి. ఎందుకంటే దోమలు గొప్ప సోషలిస్టులు. దోమలకు .. వీడు రామకృష్ణ మఠంలో పాఠాలు నేర్చుకున్నాడు, వారు పూజ్యస్వామీజీ, ఆయన బాగా చదువుకున్నాడు, అరవిందరావు గారు డీజీపీగా పనిచేశారు, ఆయన గొప్ప చీఫ్ మినిస్టరో, ప్రధానమంత్రో .. ఆయన కోట్లకి కోట్లు సంపాదించాడు, ఈ తేడాలేవీ వాటికి తెలీదు. ఒక్కటే వాటికి తెలుసు. మనిషి దొరికితే కుట్టడం తెలుసు. కుడితే అప్రయత్నంగా క్రిముల్ని మనకు పంచడం తెలుసు. కానీ ఎన్ని కోట్లు సంపాదించినా, ఎంత ఔన్నత్యంగా ఎదుగుదామనుకున్నా .. దోమల్ని పరిహరించలేకపోతే, అదుపు చేయలేకపోతే మనమందరం నష్టపోతాం. ఎందుకు సమాజాన్ని గురించి పట్టించుకోవాలి అంటే .. వ్యక్తికీ, సమాజానికీ మధ్య అవినాభావమైన సంబంధం వుంది కాబట్టి. కాబట్టి వ్యక్తిసుఖమూ, సమాజ హితమూ రెండిటినీ సంధానించకపోతే జీవితానికి అర్థం లేదు. అదే వివేకానందుడు జీవితమంతా చెప్పింది మనకి. దాన్ని గుర్తుంచుకుంటారని ఆశిస్తూ ...

ఖచ్చితంగా ఈ దేశంలో అద్భుతమైన మార్పులు వచ్చితీరతాయి. ఐదువేల సంవత్సరాల జాతి అంత తేలిగ్గా అంతరించిపోదు. మనం పోయాక కొన్ని వందల సంవత్సరాలు ఈ జాతి మనుగడ సాగిస్తుంది. కానీ మనం సకాలంలో సరైన పనులు చేయకపోతే అనవసరమైన కష్టాలపాలవుతాం. ఒక తరమో, రెండుతరాలపాటో నష్టపోతాం. యదాతథ స్థితిని కొనసాగించడం అసాధ్యమైనప్పుడు ... ఎ స్టేటస్‌కో ఈజ్ అన్‌సస్టెయినబుల్.. ఛేంజ్ ఈజ్ ఇనెవిటబుల్. బట్ వాట్ కైండ్ ఆఫ్ ఛేంజ్ డిపెండ్స్ ఆన్ వాట్ వియ్ చూజ్ టుడే. దేవుడా దేవుడా అని పూజలు చేస్తూ గాలిలో దీపం పెట్టి మార్పు కావాలని చెప్పి ఆశపడుతూ వుంటామా? ఎలాంటి మార్పు కావాలో అర్థం చేసుకుని దానికోసం సంఘటితంగా, పరిజ్ఞానంతో కలిసి పోరాడతామా?

వివేకానందుడు మళ్ళీ మళ్ళీ మనల్ని ప్రశ్నించిందదే. 20 సంవత్సరాల క్రితం మాస్కోలో ఇలాంటి సంఘటనే జరిగిందట. ఇదే వాళ్ళకి తపన. అగ్రరాజ్యంగా దేశం చెప్పుకుంటున్నాకూడా ఆ దేశంలో కనీసం తింటానికి తిండి కూడా వుండేదికాదు. ఆ నేపథ్యంలో మాస్కో నగరంలో గడ్డలు కట్టిన చలిలో కొన్ని వందలమంది ఒక రేషన్‌షాపు ముందు క్యూలో నిలుచున్నారట రొట్టెముక్కల కోసమని. ఇంట్లో పిల్లలు నకనకలాడుతున్నారు ఆకలితో. రెండుగంటలు ఊరంతా అక్కడ నిల్చునివున్నారు క్యూలో ఓపిగ్గా. కానీ రొట్టె దొరకలేదు. బాగా గడ్డలు కట్టే చలి. ఒక కుర్రాడికి ఆవేశం వచ్చింది. వెంటనే లేచి అగ్రరాజ్యమని చెప్తున్నారు, ప్రపంచమంతా మనకున్నటువంటి అణ్వాయుధాలతో అశనిపాతం చేయగలం. కానీ తింటానికి రొట్టెముక్కలు దొరకడం లేదు. నాకు చాలా కోపంగా వుంది, క్రెమ్లిన్‌కు పోయి అక్కడున్న జనరల్ సెక్రటరీని చంపేస్తానని బయల్దేరాడట. అంటే ఆ రోజుల్లో అధినేత జనరల్ సెక్రటరీ,

కమ్యూనిస్ట్‌పార్టీకి. ఆ కుర్రాడు వెళ్తే మిగతావాళ్ళంతా మౌనంగా వున్నారు ఎప్పుడు ఏమవుతుందోనని. రెండుగంటల తర్వాత ఆ కుర్రాడు తిరిగొచ్చాడు. వీళ్ళంతా ఆతృతగా అడిగారు .. ఏమైందయ్యా, ఏమైంది? చంపేశావా జనరల్ సెక్రటరీని? ఏమైంది అని అడిగారు. "ఏం చంపడమయ్యా బాబూ, చంపుదామని వెళ్ళాను. తీరా అక్కడికిపోతే ఇక్కడికంటే పొడుగాటి క్యూ వుంది అక్కడ వాడిని చంపడం కోసం అని. ఆనాటి సోవియట్ యూనియన్‌లో .. 15 రిపబ్లిక్‌లున్నాయి.. అక్కడ ప్రతిఇంట్లో, ఊర్లో దీన్ని కథలు కథలుగా చెప్పుకున్నారు. ఈ జోక్‌ను ఆస్వాదించారు, నవ్వుకున్నారు. కానీ మనం కావల్సిన మార్పు కోసం కలిసి పోరాడాలనే స్పృహ లేకపోయింది. కానీ చివరికి మార్పు వచ్చింది. 1991లో మార్పు వచ్చింది. ఆ దేశం 15 ముక్కలైపోయింది. ఒక నాగరికత స్తంభించిపోయింది. ఒక ఆధునిక వ్యవస్థ కుప్పకూలిపోయింది. ఇప్పుడిప్పుడే కూడగట్టుకుంటున్నారు. ఈ దేశం ఎక్కడికీ పోదు. కానీ కొన్ని తరాలపాటు అనవసరమైన క్లేశాల్ని మనం అనుభవించకుండా మనల్ని మనం రక్షించుకోవాలంటే, అనుకున్నటువంటి ఔన్నత్యాన్ని త్వరగా పొందాలంటే, మన జీవితాల్ని సార్థకం చేసుకోవాలి అనుకుంటే ఈవేళ మనం కులాన్నీ, ప్రాంతాన్నీ మర్చిపోయి విజ్ఞతతో, ఏం కావాలో అర్థం చేసుకుని, విద్యను సాధనంగా చేసుకుని, మౌలికమైన మార్పుల కోసం కలిసి సంఘటితంగా కృషిచేయాలి. అది జరిగినట్లయితే వచ్చే పదేళ్ళలో దేశంలో కీలకమైన మార్పులొస్తాయి. ప్రపంచ చరిత్రలో మీ తరం చిరస్థాయిగా నిలిచిపోతుంది. అందుకు మీరంతా సిద్ధపడతారని ఆశిస్తూ .. పూజ్య వివేకానందుని దివ్య స్మృతికి అంజలి ఘటిస్తూ, ఆ స్ఫూర్తి మనల్ని నడిపిస్తుందని ఆశిస్తూ, మీ అందరికీ నమస్కరిస్తూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్. ■

# అంబేద్కర్ విగ్రహాల ధ్వంసం జాతికి అవమానకరం

## -లోక్‌సత్తా హెచ్చరిక

డా॥ అంబేద్కర్ విగ్రహాలను అవమానపరచటం, ధ్వంసంచేయటం, కూల్చివేయటం వంటి చర్యల ద్వారా కులఘర్షణలను రెచ్చగొట్టాలని ప్రయత్నిస్తున్నవారిపై ప్రభుత్వం ఉక్కుపాదంతో వ్యవహరించాలని లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ డిమాండ్ చేశారు.

"రెండు కులాల మధ్య శత్రుత్వాన్ని రాజేయటం... హిందూ, ముస్లింల మధ్య విద్వేషాల్ని వ్యాపింపచేయటం కంటే తక్కువ హేయమేమీ కాదు" అని జేపీ అన్నారు.

ఆయా ఘటనలలో దెబ్బతిన్న, కూల్చివేతకు గురైన విగ్రహాలను పునఃప్రతిష్ఠించటంతోపాటు, రాష్ట్ర అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేయటాన్ని కూడా ప్రభుత్వం పరిశీలించాలని జేపీ కోరారు.

మహాత్మాగాంధీని, డా॥ బి.ఆర్ అంబేద్కర్‌ని లోక్‌సత్తా పార్టీ తన సైద్ధాంతిక జంటచిహ్నాలుగా ఎంచుకుందని జేపీ ఈ సందర్భంగా గుర్తుచేశారు. నైతిక రాజకీయాలకు గాంధీ సంకేతమైతే, చట్టబద్ధ పాలనకు, వ్యవస్థీకృత నిర్మాణానికి, అందరికీ సమానావకాశాలకు అంబేద్కర్ ప్రతీక అన్నారు. అంబేద్కర్‌లాంటి ఆధునిక భారత నిర్మాతను దళిత నేతగా భావించటం తప్పిదమేకాకుండా యావత్ దేశానికే అవమానకరమన్నారు.

జాతీయనేతలు కాకుండా మిగిలినవారి విగ్రహాల ఏర్పాటు విషయంలో రాష్ట్రప్రభుత్వం దీర్ఘకాలిక విధానాన్ని ప్రకటించి, దానిపై ప్రజలలో అవగాహన పెంచాలని జేపీ కోరారు. ఒక క్రమపద్ధతి లేకుండా రాష్ట్రమంతటా వేలాది విగ్రహాలను ఇష్టమొచ్చినట్టు ఏర్పాటు చేస్తుండటం గందరగోళానికి, అరాచకత్వానికి దారితీస్తుందని జయప్రకాష్ నారాయణ్ ఒక ప్రకటనలో అన్నారు.

# నాటి రాజకీయాలకు ప్రతీక

- **చుక్కారామయ్య** (శాసనమండలి సభ్యులు)

ప్రజల కోసమే తమ జీవితాలను అంకితం చేసిన నేతలు నాటి తరానికి చెందినవారు. ఆస్తిపాస్తులు ముఖ్యం కాదు, ప్రజల ఆదరాభిమానాలే ఆస్తిగా జీవించింది నాటి తరం. వాళ్లు జీవించినంత కాలం ఆ విలువలనే తమ శ్వాసగా జీవించారు. తమ సంతానాన్ని వారసులుగా ముందుకు తేలేదు. అందుకే ఆ తరం నాయకులను ప్రజలు తమ గుండెల్లో దాచుకున్నారు. ఆ కోవకు చెందిన నాయకుడు మన వరంగల్లు రాజలింగము.

తెలంగాణలో ప్రైవేట్ స్కూళ్లు పెట్టుకునేందుకు నాడు అనుమతి లేకుండేది. స్కూళ్లు ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలన్నది ఫ్యూడల్ సంస్కృతి. అదే పారిశ్రామిక వ్యవస్థలో ప్రజలు చదువుకుంటే తమకు వర్క్‌ఫోర్స్ ఎక్కువగా దొరుకుతుందని, పరిశ్రమకు కావాల్సిన మనుషులు ఎక్కువగా దొరుకుతారని పెట్టుబడిదానీ వర్గం భావించింది. ఫ్యూడల్ వ్యవస్థ అందరికీ చదువుకునే అవకాశం కల్పిస్తే ప్రశ్నించేతత్వం వస్తుందనే భావనలో ఉండేది. అలాంటి సమయంలో వరంగల్ పట్టణంలో 'ఆంధ్ర విద్యార్థిని' అనే పేరుతో ఒక పాఠశాల ప్రారంభానికి కారకులైన మనుషుల్లో రాజలింగం గారు ఒకరు. 1945 నాటి సంఘటన ఇది. రాజకీయ చైతన్యం కలిగించడానికి జాతీయ విద్యాలయాలు మచిలీపట్నం, ఏలూరులలో పెట్టినట్టే జాతీయ హైస్కూళ్లు హైదరాబాద్, వరంగల్‌లలో ఆరంభమయ్యాయి. ఒక స్కూలు ఆరంభానికి కావల్సి మూలధనం ఇచ్చే స్థోమత నాడు చాలా తక్కువ మందికి ఉండేది. డబ్బున్న షావుకారులు ఉన్నారు కానీ వాళ్లు విద్యాదాతలుకారు. అప్పుడు చందా కాంతయ్య ముందుకు వచ్చారు. కాంతయ్య డబ్బుల్లేని దాత. కాటన్ వ్యాపారం చేసేవారు. నాటి వ్యాపారంలో ఎంత డబ్బు వస్తే అంత డబ్బును స్కూల్‌కు ఇస్తానని ఆయన వాగ్దానం చేశారు. అది వరంగల్ ప్రజల అదృష్టమో లేక నైజాం ప్రభుత్వ దురదృష్టమో కానీ చందా కాంతయ్య ఒకేరోజుకు యాభైవేల రూపాయలు కాటన్ వ్యాపారంలో లాభం వచ్చింది. చందా కాంతయ్య ఒకేరోజుకు యాభైవేల రూపాయలు కాటన్ వ్యాపారంలో లాభం వచ్చింది. చందా కాంతయ్య కట్టుకునేందుకు రెండో ధోతి లేకున్నా, అన్న ప్రకారం యాభైవేల రూపాయలు దానం చేశాడు. హైదరాబాద్‌లో ఉన్న ఎన్.కె.రావు అప్పటికే హైదరాబాద్‌లో ప్రైవేట్ యాజమాన్యాలతో పాఠశాలలను ప్రారంభించారు. కాబట్టే ఆ

## మొక్కవోని యోధుడు రాజలింగం

### జేపీ నివాళి

మచ్చలేని నిజాయతీకి, విలువలకు, వినమ్రతకు నిలువెత్తు నిదర్శనం ఎం.ఎస్ రాజలింగం అని లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ నివాళులర్పించారు. ఎంతో విశ్వసనీయతను, ప్రతిష్ఠను మూటగట్టు కున్న రాజలింగం... చివరి శ్వాస వరకూ ప్రజాప్రయోజనాల కోసమే తపించారన్నారు.

రాజలింగం మృతి పట్ల జేపీ ప్రగాఢ సంతాపం తెలియచేస్తూ... బ్రిటీషువారి నుంచి భారతదేశాన్ని, నిజాంపాలన నుంచి తెలంగాణను విముక్తి చేసేందుకు రాజలింగం సాహసోపేత పోరాటం చేశారని గుర్తుచేశారు. జీవితకాలం తెలంగాణ ప్రజల అభ్యున్నతికి నిబద్ధతతో కృషిచేశారన్నారు.

"స్థాయి, సామర్థ్యం గల రాజలింగంలాంటి వ్యక్తులకు కీలకపాత్ర పోషించే అవకాశం ఇవ్వకపోవటం వల్ల జనజీవితంలో, బహిరంగచర్చలో ప్రమాణాలు దిగజారుతున్నాయి" అని జయప్రకాష్ నారాయణ్ ఒక ప్రకటనలో అన్నారు.

### భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించిన లోక్‌సత్తా నేతలు

రాజలింగం భౌతికకాయాన్ని చిక్కడపల్లిలోని ఆయన స్వగృహంలో లోక్‌సత్తా పార్టీ నేతలు కటారి శ్రీనివాసరావు, బండారు రామ్మోహనరావు, పి.భాస్కరరావు, ఎం.సత్యనారాయణ, సంతోష్ తదితరులు సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబసభ్యులకు తమ సానుభూతిని తెలిపారు.

అనుభవంతో 'ఆంధ్రవిద్యావర్ధిని'అనే పేరుతో స్కూల్‌ను మట్టేవాడ పోలీస్‌స్టేషన్ పక్కన నెలకొల్పారు. ఉపాధ్యాయులకు జీతం ఇచ్చే పరిస్థితి కూడా లేకుండేది. నామమాత్రపు జీతంతో అప్పుడు చంద్ర మౌళేశ్వరరావు, రాజలింగం ఇద్దరు టీచర్లుగా చేరారు. వీళ్లు జీతం లేని టీచర్లు. 'ఆంధ్ర విద్యార్థిని' హైస్కూల్ ప్రారంభించగానే విరివిగా ప్రజల నుంచి ఆదరణ లభించింది. ఒక సంవత్సరంలోనే 500 నుంచి 600 మంది విద్యార్థులు చేరారు. దేశభక్తితో స్వాతంత్ర్య ఉద్యమం లో పాఠశాలను ఏర్పాటు చేయడం ఆ రోజుల్లో ఉన్న ఒక సాంప్రదాయ కార్యక్రమం. స్కూల్లో పనిచేయడం, స్కూల్ వదలగానే రాజకీయ సామాజిక కార్యక్రమంలో పాల్గనేవాళ్లు. నాడు కరపత్రాలు అచ్చువేసే ఆర్థిక స్థోమత కూడా లేకుండేది. రాజలింగం ఇంట్లో కాగితాలు తయారుచేసేవారు. ఆయన వార్ధాలో ఉండి గాంధీ ఆశ్రమం నుంచి నేర్చుకొచ్చిన విద్య ఏమిటంటే కాగితం తయారు చేయడం. కాగితాలు తయారు చేసుకోవడం, కరపత్రాలు రాయడం, అచ్చువేయడం, పంచిపెట్టడం లాంటి పనులన్నీ రాజలింగమే చేసేవారు. వరంగల్ రాజకీయ చైతన్యానికి దోహదపడ్డ మహావ్యక్తుల్లో ఈయనొకరు. హన్మకొండలో రాజకీయ ఉద్యమాన్ని కాళోజీ నడిపిస్తే, వరంగల్ వ్యాపార కేంద్రంలో రాజలింగం రాజకీయ చైతన్య ఉద్యమానికి కారకులయ్యారు. ఈ రాజకీయ ఉద్యమమే అజాంజాహీ మిల్లు కార్మికుల ఉద్యమానికి ప్రేరణనిచ్చింది. దానితో సర్వవేవభట్ల రామనాథం తన ఆస్తినంతా అమ్ముకుని కార్మిక ఉద్యమాన్ని నిర్మించాడు. రెండో వైపున ఆచారి పత్రికను నడిపించాడు. ఈయన జనధర్మ పత్రిక నడిపించాడు. వీరందరి కృషి వల్లనే వరంగల్ రాజకీయ కేంద్రంగా మారింది. ఒక టీచర్‌గా జీవితం ఆరంభించి, సామాజిక కార్యకర్తగా ఎదిగా క్రమంగా రాజకీయ నాయకుడయ్యాడు.

పోలీస్ యాక్షన్ తర్వాత ఫలియప్పన్ వరంగల్‌కు కలెక్టర్‌గా వచ్చాడు. రాజలింగం, చంద్రమౌళీశ్వర రావును కలెక్టరుకు పరిచయం చేస్తూ కాంగ్రెస్ వాళ్లు నాయకులని చెప్పారు. ఎవరు వీళ్లని రెండుసార్లు కలెక్టర్ అడిగినా కాంగ్రెస్ నాయకులని కలెక్టర్‌కు సమాధానం చెప్పారు. ఏం పని చేస్తారంటే ఏ వృత్తిలేదని చెప్పారు. ఆ కలెక్టర్ అడిగిన మాటతో హైదరాబాద్‌కు వచ్చి రాజలింగం, చంద్రమౌళీశ్వరావులిద్దరూ న్యాయశాస్త్ర విద్య చదువుకుని అడ్వకేట్‌లయ్యారు. హైదరాబాద్ హైకోర్టులో రాజలింగం ప్రాక్టీస్ చేస్తూ వరంగల్ రాజకీయరంగంలో చురుకుగా పనిచేసేవాడు. కాంగ్రెస్ అతివాదుల్లో రాజలింగం ఒకరు. కోదాటి నారాయణరావుతో ఈయన సన్నిహితంగా ఉండేవాడు. భూస్వాములంటే భగ్గుమనే కోపం, కమ్యూనిస్టులంటే రాజలింగంకు ఎంతో ఆదరణ. వరంగల్ అసెంబ్లీ సీటు కోసం కాంగ్రెస్ పార్టీకి రాజలింగం దరఖాస్తు చేసుకున్నారు. కానీ అతనికి గ్రామీణ ప్రాంతం అయిన 'సంగెం' నుంచి కాంగ్రెస్ పార్టీ సీటిచ్చింది. వరంగల్‌లో అయితే ఆయనకు ఆర్థికసాయం చేసేవాళ్లు. కానీ సంగెంకు ఈయన కొత్త. నామినేషన్‌కు కూడా డిపాజిట్ డబ్బు లేదు. వరంగల్ ప్రజలు చందాలు వేసుకుని డిపాజిట్ డబ్బుకట్టారు. 1952 నాటి నేతల స్థితిగతులివి. ఆ రోజుల్లో డబ్బు పెట్టుకుని ఎన్నికల్లోకి రాకపోయేది. మనుషుల త్యాగం, సేవాతత్పరతే ఎన్నికల నీతి. అదే వాళ్ల లక్ష్యం. ఒక కారులోనే నియోజక వర్గమంతా తిరిగేవారు. మిగతా కార్యకర్తలు సైకిళ్లపైన, కాలినడకన తిరుగుతూ ప్రచారం ప్రచారం చేసేవారు. అలాంటి రాజలింగం సంగెం నుంచి ఎన్నికయ్యారు. బూర్గుల రామ కృష్ణారావు మంత్రివర్గంలో అటవీ శాఖమంత్రిగా బాధ్యతలు నిర్వహించాడు. ఆ రోజుల్లో ఆయనకు ఇల్లులేదు. ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఉండేవాడు. ఆయనకు రాజకీయాలు వృత్తికాదు. రాజకీయాలు సమాజ నిర్మాణానికి ఒక సాధనంగానే అనుకునే వారు. ఆ తరానికి చెందిన మనిషి రాజలింగం.

చివరకు చిక్కడపల్లిలో ఎమ్మెల్యేలకు ఇచ్చేదాంట్లో ఒక ప్లాట్ ఇచ్చారు. ఆయన ప్రస్తుతం ఉండి కన్నుమూసిన ఇల్లు కూడా అదే. ఆయన కొడుకులను ఎవ్వరినీ రాజకీయాల్లో రానివ్వలేదు. నాడు రాజకీయాలు వారసత్వం కాదు. ప్రజల నుంచి వచ్చిన వాడే నాయకుడు. అట్లా వచ్చినవారే ఎమ్మెల్యే, మంత్రి అయ్యేవారు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత ఒక కాంగ్రెస్ కార్యకర్తగానే ఉండిపోయాడు. రాజకీయాలు మారాయి. కానీ ఆ పాతతరం నేతల విలువలు మారలేదు. ఆ విలువలు పలుచబడలేదు. తన శ్రమతో అడ్వకేట్‌గా బతికాడు. కాంగ్రెస్‌కార్యకర్తగా జీవించాడు. తనను విభేదించిన వారిని కూడా ఆయన గౌరవించాడు. మేం ఆయన రాజకీయాలతో ఏకీభవించకున్నా రాజలింగం వ్యక్తిత్వాన్ని మనసారా గౌరవించేవాళ్లం. ఆయన మమ్మల్ని ఎంతో ఆప్యాయంగా చూసుకునేవారు. అట్లాంటి మనిషిని పోగొట్టుకున్నందుకు వరంగల్ వాసులు, ప్రజాస్వామికవాదులు చింతిస్తారు. నాటి రాజకీయ సంస్కృతికి మిగిలిన ఆనవాళ్లు కూడా పోగొట్టుకున్నాం. ఈయన కాళోజీ సహచరుడు. మేం గౌరవించే కాంగ్రెస్ వారిలో తొలితరం నేతలు క్రమంగా కన్నుమూస్తున్నారు. ■

# మద్యంపై ప్రభుత్వాల తీరు గర్హనీయం

## డా॥ జయప్రకాష్ నారాయణ్

తామ యధేచ్ఛగా దోపిడీకి పాల్పడేందుకే కాంగ్రెస్, తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు ఓటుబ్యాంకు రాజకీయాలతో అవినీతిని, మద్యాన్ని పెంచి పోషిస్తున్న తీరుపై లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

పార్టీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో జయప్రకాష్ నారాయణ్ మాట్లాడుతూ... మద్యం సిండికేట్లపై, ముడుపులపై దాదాపు నెలరోజుల క్రితం ఏసీబీ ఇచ్చిన నివేదికను రాష్ట్రప్రభుత్వం ఇప్పటివరకూ ఎందుకు బైటపెట్టటంలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్... మూడు పార్టీలకు సారా వ్యాపారంలో సంబంధముందని, దొంగలు దొంగలు ఊళ్లు పంచుకుంటున్నట్టు మద్యం వ్యాపారాన్ని పంచుకున్న ఆ పార్టీలు ప్రజల్ని మభ్యపెట్టేందుకు మాత్రం పైపైన విమర్శలు చేసుకుంటున్నాయన్నారు. ఏసీబీ నివేదికపై తొలుత గగ్గోలుపెట్టిన ఆ పార్టీలు అందులో భాగస్వాములుగా ఉండటం వల్లే ఇప్పుడు మౌనం పాటిస్తున్నాయన్నారు. మంత్రులు, అధికారులు, మీడియా,అన్ని సాంప్రదాయ పార్టీలకు చెందిన శాసనసభ్యులు ఆ సిండికేట్లలో భాగస్వాములుగా ఉన్నట్టు నిర్దిష్ట ఆధారాలు వెలుగులోకి వచ్చాయన్నారు. అందువల్లే, నిందితుల్ని ప్రాసిక్యూట్ చేయటం అలావుంచి కనీసం ఏసీబీ నివేదికను కూడా ప్రభుత్వం బైటపెట్టలేకపోతోందన్నారు. మద్యం మహమ్మారి నుంచి పేదల్ని కాపాడేందుకు లోక్‌సత్తా తప్ప ఏ పార్టీ చిత్తశుద్ధితో ప్రయత్నం చేయటంలేదని, ప్రభుత్వమే మద్యం రిటైల్ దుకాణాలను పరిమితంగా, పరిమిత వేళల్లో నిర్వహించాలని తమ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. సమాచారహక్కు చట్టం కింద ఏసీబీ నివేదికను వెలువరించాలని దరఖాస్తు పెడుతున్నామని, నివేదికను ఇవ్వకపోతే కోర్టుకు సైతం వెళ్తామని, దోషులపై అవినీతి నిరోధక చట్టం కింద చర్యలు తీసుకునేలా పోరాడతామని అన్నారు. ■

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత పదేళ్ళలో పెరిగిన మద్యం అమ్మకాలు జిల్లాల వారీగా ( కోట్ల రూపాయలలో)**

| జిల్లాలు | 2000-01 | 01-02 | 02-03 | 03-04 | 04-05 | 05-06 | 06-07 | 07-08* | 08-09 | 09-10 | Upto Nov 11 | Growth Rate in % |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| హైదరాబాద్ | 304 | 345 | 398 | 444 | 514 | 592 | 694 | 900 | 1117 | 1288 | 997 | 14 |
| రంగారెడ్డి | 208 | 247 | 299 | 348 | 419 | 538 | 812 | 1000 | 1239 | 1438 | 1085 | 20 |
| అదిలాబాద్ | 72 | 82 | 106 | 116 | 134 | 145 | 181 | 201 | 301 | 377 | 268 | 15 |
| నిజామాబాద్ | 65 | 69 | 80 | 85 | 93 | 113 | 156 | 206 | 253 | 296 | 219 | 14 |
| మెదక్ | 66 | 75 | 83 | 88 | 103 | 130 | 214 | 295 | 374 | 437 | 304 | 19 |
| నల్గొండ | 122 | 131 | 150 | 143 | 175 | 220 | 306 | 392 | 479 | 549 | 409 | 15 |
| మహబూబ్‌నగర్ | 77 | 80 | 98 | 107 | 130 | 163 | 252 | 326 | 394 | 483 | 338 | 18 |
| వరంగల్ | 138 | 148 | 163 | 178 | 108 | 235 | 282 | 412 | 538 | 598 | 442 | 15 |
| కరీంనగర్ | 156 | 169 | 200 | 214 | 243 | 273 | 335 | 474 | 610 | 708 | 520 | 15 |
| ఖమ్మం | 79 | 80 | 88 | 94 | 115 | 126 | 153 | 186 | 219 | 332 | 243 | 14 |
| కర్నూలు | 68 | 77 | 91 | 98 | 117 | 138 | 167 | 246 | 329 | 438 | 328 | 17 |
| చిత్తూరు | 138 | 156 | 167 | 179 | 204 | 242 | 300 | 421 | 543 | 619 | 463 | 15 |
| అనంతపురం | 82 | 88 | 99 | 106 | 118 | 134 | 161 | 264 | 363 | 391 | 291 | 16 |
| కడప | 83 | 94 | 109 | 118 | 142 | 167 | 199 | 569 | 318 | 421 | 309 | 16 |
| నెల్లూరు | 123 | 137 | 162 | 171 | 193 | 221 | 261 | 375 | 508 | 567 | 419 | 15 |
| ప్రకాశం | 90 | 98 | 111 | 104 | 130 | 158 | 291 | 342 | 390 | 432 | 328 | 16 |
| గుంటూరు | 180 | 187 | 206 | 197 | 239 | 271 | 322 | 482 | 638 | 705 | 521 | 13 |
| విజయవాడ | 195 | 200 | 212 | 204 | 233 | 269 | 324 | 463 | 602 | 655 | 489 | 12 |
| పశ్చిమగోదావరి | 162 | 176 | 191 | 186 | 217 | 259 | 296 | 407 | 513 | 554 | 390 | 12 |
| తూర్పుగోదావరి | 176 | 191 | 228 | 218 | 241 | 297 | 336 | 465 | 581 | 650 | 512 | 13 |
| విశాఖపట్నం | 214 | 129 | 248 | 242 | 278 | 359 | 429 | 472 | 517 | 784 | 569 | 13 |
| విజయనగరం | 63 | 71 | 86 | 93 | 119 | 155 | 185 | 245 | 316 | 345 | 260 | 17 |
| శ్రీకాకుళం | 66 | 75 | 90 | 102 | 121 | 144 | 171 | 243 | 296 | 322 | 241 | 16 |
| మొత్తం | **2936** | **3207** | **3677** | **3843** | **4497** | **5363** | **6740** | **9200** | **11771** | **13402** | **9957** | **15%** |

# 73 దేశాల విద్యార్థులకు ప్రపంచ పరీక్ష క్రింది నుండి 2వ స్థానంలో భారతీయ విద్యార్థులు

ప్రపంచం అంతా భారతదేశాన్ని చదువుల "పవర్ హౌజ్" గా చూస్తున్నది. ప్రతిష్టాత్మకంగా వెలుగొందుతున్న కొన్ని ఐ.ఐ.టి. ల వంటి సంస్థల్ని చూసి వారు అలా భావిస్తున్నారు. ఈ పైపై మెరుగుల్ని తొలగించి మన విద్యావ్యవస్థను చూస్తే దాని అసలు రంగు బైట పడుతుంది. ప్రపంచవ్యాప్తంగా వున్న విద్యావ్యవస్థలపై ఒఇసిడి (ఆర్గనైజేషన్ ఫర్ ఎక్నామిక్ కో ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ సంస్థ) పీసా పేరుతో (ప్రొగ్రామ్ ఫర్ ఇంటర్‌నేషనల్ స్టూడెంట్స్ ఎసెస్‌మెంటు) 73 దేశాలలో ఒక సర్వేను నిర్వహించింది. ఈ సర్వేలో 5 లక్షల మంది విద్యార్థుల స్థాయిని పరీక్షించారు. 2 గంటల పరీక్ష రూపంలో దీనిని నిర్వహించారు. ఈపరీక్షలో పాల్గొన్న భారతీయ విద్యార్థులు 73 దేశాలలో కింది నుండి 2వ స్థానంలో అంటే 72వ స్థానంలో నిలిచారు.

ఈ పీసా పరీక్షలో తొలిసారి పాల్గొన్న చైనాలోని షాంఘై రాష్ట్రం విద్యార్థులు చదవడంలో మొదటి స్థానం లోనూ, మాథమేటిక్స్, సైన్సులలో అగ్రస్థానాలలోనూ వున్నారు.

| వివిధ దేశాలు | చదవటంలో | గణితంలో | సైన్స్‌లో |
|---|---|---|---|
| హిమాచల్ ప్రదేశ్ | 317 | 338 | 325 |
| తమిళనాడు | 337 | 351 | 348 |
| ఒఇసిడి ఏవరేజ్ | 493 | 496 | 501 |
| శాంఘై – చెన్నై | 556 | 386 | 405 |
| సౌత్ కొరియా | 539 | 600 | 575 |
| ఫిన్‌ల్యాండ్ | 536 | 546 | 538 |
| యుఎస్ఏ | 500 | 541 | 554 |
| బ్రెజిల్ | 412 | 487 | 502 |
| రష్యా | 459 | 468 | 478 |
| ఇండోనేషియా | 402 | 371 | 383 |
| మెక్సికో | 425 | 419 | 416 |
| టర్కి | 464 | 445 | 454 |
| అర్జెటీనా | 398 | 388 | 401 |



ఒఇసిడి నిర్వహించిన పరీక్షలలో అత్యాధునికమైన మాథమేటిక్స్‌లో క్లిష్టమైన సమస్యలను పరిష్కరించడంలో సరాసరి 3శాతంగా వుంటే షాంఘైకి చెందిన 15 సంవత్సరాల పిల్లల బృందంలో 25శాతం మించి అలాంటి ప్రతిభను ప్రదర్శించారు.

భారతదేశంలో విద్య, అభివృద్ధి రంగాలలో ముందున్న రాష్ట్రాలుగా భావిస్తున్న తమిళనాడునీ, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల నుండి ఈ పీసా పరీక్షకు కేంద్రప్రభుత్వం విద్యార్థుల్ని ఎంపిక చేసింది. అయినా ఫలితాలు దారుణంగా వున్నాయి.

మాథమేటిక్స్‌లో భారతదేశానిది బలమైన స్థితి అని భావిస్తున్నాం. కాని ఈ పరీక్షలో చివరి 2, 3 స్థానాలను సంపాదించి కేవలం కజికిస్తాన్ కంటే ముందున్నారు. ఇంగ్లీషు పాఠం చదవడంలో కూడా తమిళనాడు, హిమాచల్‌ప్రదేశ్ విద్యార్థులు మళ్లీ కజికిస్తాన్ కంటే ముందు మాత్రమే వున్నారు. ఇందులో బాలుర కంటే బాలికలే నయంగా వున్నారు.

ఇక సైన్స్‌లో ఫలితాలు మరింత కనిష్టంగా వున్నాయి. హిమాచల్‌ప్రదేశ్ అట్టడుగుస్థానంలో వుంది. కిజికిస్తాన్ కంటే కింద వుంది. తమిళనాడు విద్యార్థులు కాస్త మెరుగుగా కింది నుండి 3వ స్థానంలో వున్నారు.

ఈ పోటీలో పాల్గొన్న భారతీయ విద్యార్థుల సరాసరి, ప్రపంచంలో అగ్రస్థానంలో వున్నవారి కంటే 200 పాయింట్లు దిగువన్న వున్నారు. భారతీయ విద్యార్థులు పొందిన పాయింట్ల ఆధారంగా నిపుణులు వేసిన అంచనా ప్రకారం మనదేశపు 8వ తరగతి విద్యార్థుల స్థాయి దక్షిణకొరియాలోని 3వ తరగతి మేధమేటిక్స్ విద్యార్థులతోనూ, చదివేనైపుణ్యంలో 2వ తరగతి షాంఘై విద్యార్థులతోనూ సమానంగా వుంది.

ఈ రిపోర్టుప్రకారం హిమాచల్ ప్రదేశ్‌లో 11 శాతం విద్యార్థులలో మాత్రమే కనీసంగా అవసరమైన చదివే నైపుణ్యాలు కలిగి వున్నారు. ఈ కనీస స్థాయి కంటే 89 శాతం మంది విద్యార్థులు దిగువన ఉన్నారు.

భారతదేశం తన పాఠశాలలో ఏం జరుగుతోందో పరిశీలించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

జాతీయ ఆదాయానికీ, విద్యారంగంలో విజయాలకీ మధ్య ఇంకా సంబంధం వున్నమాట నిజం. కాని పీసా ఫలితాలు మరొక అంశాన్ని స్పష్టం చేస్తున్నది. రెండు దేశాలు అభివృద్ధి స్థాయిలో సమానమైన స్థితిలో వున్నప్పటికి విద్యారంగంలో ఫలితాలు భిన్నంగా వుంటున్నాయి. ఇంతవరకు ప్రపంచాన్ని సంపన్నదేశాలు, బాగా చదువు వున్న దేశాలుగానూ, పేదదేశాలు తక్కువ చదువుగల దేశాలుగానూ విభజించడం సరికాదని తేలుతున్నది. ■


**సమాజహితం కోరే రాజకీయం కోసం - రాష్ట్రంలో అవినీతి రహిత పాలన కోసం**
**మీ సహకారాన్నీ తోడ్పాటునీ అందించండి**

# లోక్‌సత్తా పార్టీకి విరాళాలు ఇవ్వండి

**మీరిచ్చే విరాళాలకు పూర్తిగా ఇన్‌కంటాక్స్ రాయితీ వుంటుంది.**

- అవినీతిని అంతం చెయ్యడానికి, రాజకీయాలను క్షాళణ చెయ్యడానికి రూపుదిద్దుకున్న ప్రజాఉద్యమమే లోక్‌సత్తా పార్టీ
- ప్రజలు ప్రభువులు – పాలకులు సేవకులేనన్న నినాదాన్ని ఇచ్చిన పార్టీ లోక్‌సత్తా పార్టీ

ఇది ప్రజల ఉద్యమం – ప్రజలే దీనిని పెంచి పోషించుకోవాలి.

**ఫిబ్రవరి 11-26**
**లోక్‌సత్తా నిధి సేకరణ పక్షం**

మీరిచ్చే విరాళం బలప్రదర్శనల కోసం జనాల తరలింపులకీ మద్యం పంపిణీకి ఒక్క రూపాయి కూడా వినియోగంకాదు. మీరిచ్చే విరాళం కార్యకర్తల జేబుల్లోకి, నాయకుల ఎకౌంట్లలోకి ఒక్క రూపాయి కూడా తరలిపోదు.

మీరిచ్చే విరాళం ప్రతి రూపాయి ప్రజాచైతన్య కార్యక్రమాలకే వినియోగం అవుతుంది. మీరిచ్చే విరాళం ధన రాజకీయాన్ని జనరాజకీయం చేసే కార్యకలాపాలకే వెచ్చించబడుతుంది.

మీరిచ్చే విరాళాలకు మొత్తానికి రశీదులు / కూపన్లు విధిగా ఇస్తారు. మీరిచ్చే విరాళం ప్రతిరూపాయి విధిగా రాష్ట్రపార్టీ కార్యాలయానికే చేరుతుంది. అక్కడనుండే పార్టీ కార్యకలపాలకు వినియోగం అవుతుంది.

మీరిచ్చే విరాళాలకు ప్రతి ఏటా జమాఖర్చులు ఆడిట్‌చేయించి వెబ్‌సైట్‌లో అందరికీ అందుబాటులో వుంచుతున్న ఏకైకపార్టీ లోక్‌సత్తా పార్టీ.

మీరిచ్చే విరాళం లోక్‌సత్తా పార్టీని బలోపేతం చేస్తుంది. రాష్ట్ర రాజకీయాన్ని మారుస్తుంది. అవినీతి రహిత పాలనకు ద్వారాలు తెరుస్తుంది.

**ఫిబ్రవరి 11–26 తేదీల మధ్య లోక్‌సత్తా పార్టీ నాయకులు, కార్యకర్తలు మీ సహాయాన్ని అర్థించడానికి వస్తారు. మీశక్తి మేరకు ఇవ్వగలిగినంత హెచ్చు మొత్తాలను విరాళాలుగా ఇవ్వండి లోక్‌సత్తాపార్టీని ఆదరించండి, ఆశీర్వదించండి.**

**లోక్‌సత్తా పార్టీ**

# 'భీమసింగి'లో అవకతవకలు నిజమే

- విచారణలో ప్రాథమికంగా తేల్చిన అధికారి
- కలెక్టరుకు 9 పేజీల నివేదిక
- మెరుగైన విచారణకు సూచన

జిల్లాలో ఏకైక సహకార చక్కెర కర్మాగారం భీమసింగి సహకార చక్కెర కర్మాగారంలో 2009-2011లో పలు అవకతవకలు జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. దీనివల్ల కర్మాగారానికి లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లినట్లు తేలింది. కర్మాగారంలో అప్పటి ఇన్‌ఛార్జి మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేసిన అనంతరావు నిబంధనలకు విరుద్ధంగా విధులు నిర్వహించారని అనవసరపు కొనుగోళ్లు, ఆర్థిక లావాదేవీల్లో అవకతవకలు, అనవసరంగా అదనపు పనిదినాలు కల్పించి కర్మాగారానికి లక్షలాది రూపాయలు నష్టపరిచారనే ఆరోపణలపై విచారణ జరిపించాలని లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అప్పట్లో కలెక్టర్‌కు దరఖాస్తు చేశారు. ఈ దరఖాస్తును పరిశీలించిన కలెక్టరు ఎం.వీరబ్రహ్మయ్య జిల్లా విచారణాధికారిగా జిల్లా సహకారాధికారి ఎం.భాందవరావును నియమించారు. విచారణ పూర్తిచేసిన ఈ అధికారి తన నివేదికలో నిబంధనలకు విరుద్ధంగా పనులు జరిగాయని, దీనివల్ల కర్మాగారంలో లక్షలాది రూపాయలు దుర్వినియోగం అయ్యాయని పేర్కొన్నారు. అందుకు బాధ్యులుగా అప్పటి ఇన్‌ఛార్జి ఎం.డి. ఇ.ఆనందరావేనని పేర్కొన్నారు. మరింత మెరుగయిన విచారణకు సాంకేతిక సిబ్బందితో విచారణ జరిపించాలని సూచించారు. విచారణ నివేదికలో అంశాలు పరిశీలిస్తే అనేక అవకతవకలు నిజమేనని ప్రాథమికంగా నిర్ధారణ అయింది.

## ఇది లోక్‌సత్తా విజయం : బాబ్జీ



2009-10, 2010-11లో అనేక అవకతవకలు జరిగాయని అప్పట్లో లోక్‌సత్తా ఆందోళనలు చేసింది. ఈ అవకతవకలపై విచారణ నిర్వహించ మనడం అందుకు స్పందించిన కలక్టరు విచారణాధికారిని వెయ్యడం లోక్‌సత్తా పార్టీ ఘనవిజయం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ పేర్కొన్నారు.

### నిబంధనలకు విరుద్ధంగా అదనపు పనిదినాలు

నిబంధనలకు విరుద్ధంగా 2009-10లో రూ॥7,45,744లు, 2010-11లో రూ॥15,58,822 విలువైన



అదనపు పని దినాలను కార్మికులకు, ఉద్యోగులకు కల్పించారు. ఈ పనిదినాలు ఏ ప్రాతిపాదికను కల్పించారో సరైన ఆధారాలు లేవు. ఉదాహరణకు 2006-07లో కర్మాగారం 2,24,676 మెట్రిక్ టన్నుల గానుగ నిర్వహించి 16,495 అదనపు పనిగంటలు కల్పించి కేవలం రూ॥6,70,594 చెల్లించారు. అదే 2010-11లో కేవలం 1,04,900 మెట్రిక్ టన్నుల చెరకు గానుగ నిర్వహించి 20,259 అదనపు పని గంటలు కల్పించి రూ॥15,58,822 చెల్లించినట్లుగా తన నివేదికలో తెలిపారు. కేవలం ఎండీ ఇష్టారాజ్యంగా వ్యవహరించారని తెలపడానికి ఇదొక ఉదహరణ.

## నిబంధనలకు విరుద్ధంగా కొనుగోళ్లు

అప్పటి ఎండీ అనందరావు తనకు గల విస్తృత అధికారాలను దుర్వినియోగం చేసి నిబంధనలకు విరుద్ధంగా అనవసరపు కొనుగోళ్లు చేసి లక్షలాది రూపాయలు దుర్వినియోగం చేసినట్లు విచారణాధికారి తన నివేదికలో పేర్కొన్నారు. ఇన్‌ఛార్జి మేనేజింగ్ డైరక్టర్‌గా లక్ష రూపాయలలోపు విలువైన అత్యవసర యంత్ర పరికరాల కొనుగోళ్లకు ఇంటర్నల్ కమిటీ ద్వారా అవకాశం ఉంది. దీనిని అడ్డుపెట్టుకుని అనేక యంత్రపరికరాలు కొనుగోలు చేసినట్లు విచారణలో తెలిపారు. 2009-10, 2010-11లో ఎటు వంటి టెండర్లు పిలవకుండా కేవలం యాజమాన్యానికి అందుబాటులో ఉన్న కొన్ని కంపెనీలతో లాలూచి పడి కొటేషన్ల ద్వారా పరికరాలు కొనుగోలు చేశారు. లక్ష రూపాయలు దాటి 5 లక్షలు వరకు కొనుగోళ్ళు కమిటీ ఆమోదంతో కొనుగోలు చెయ్యాల్సి ఉంది. ఆ పైబడి కొనుగోళ్లకు చక్కెర కమిషనరు అనుమతి ఉండాలి. అందుకు విరుద్ధంగా 120 హెచ్.పి. కిర్లోస్కర్ మోటార్‌ను రూ॥6,85,630 కొనుగోలు కమిటీ ఆమోదంతో అప్పటి కర్మాగార పర్సన్ ఇన్‌ఛార్జి ఢిల్లీరావు చెల్లింపులు చేశారు. ఇది నిబంధనలకు విరుద్ధంగా జరిగినట్లు విచారణాధికారి పేర్కొన్నారు. 2009-10, 2010-11 సీజన్‌లో కర్మాగార మరామతుల కోసం రూ॥61,05,686, రూ॥1,15,38,807 జనరల్ స్టోర్సు సామాగ్రి కొనుగోలుకు రూ॥1,44,74,351, రూ॥1,79,00,639 చెల్లింపులు చేశారు. చాలా సొమ్ము కర్మాగారంలోనే ఒచర్ల ద్వారా చెల్లించారు. నిబంధనలకు విరుద్ధంగా కావాలనే తప్పుదోవలో నగదు చెల్లింపులు చేసారని విచారణాధికారి తన నివేదికలో తెలిపారు.

## పాలీథిన్ సంచుల కొనుగోళ్లలో అక్రమాలు

2010-11 సీజన్‌లో 50 వేల పాలీథిన్ సంచులు కొనుగోలు చేశారు. ఈ సంచుల్లో పంచాదార నింపడానికి కార్మికులు విముఖత చూపడంతో నిరుపయోగంగా ఉండిపోయాయి. వీటిపై కర్మాగారం పేరు ముద్రించడంలో సంబంధిత కంపెనీవారు తిరిగి తీసుకోవడానికి అంగీకరించలేదు. దీంతో ఆ కంపెనీకి రూ॥16,51,000 చెల్లించాలి. అర్టిఫిక్ సొల్యూషన్సు, హైదరాబాద్ కంపెనీ వారికి 24.02.11న పర్చేజు అర్డరు కర్మాగార యాజమాన్యం ఇచ్చింది. ఆ కంపెనీవారు అంతకు ముందుగానే 15.02.2011న (డెలివరీ చలానా నెం.153 ప్రకారం) కర్మాగారానికి సదరు సంచులు సరఫరా చేసినట్లుగా కర్మాగార రికార్డులో ఉంది.

## సాంకేతిక సిబ్బందితో విచారణ నిర్వహించాలి

మొత్తం 2009-10, 2010-11 సీజన్‌లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి అనేక లక్షల రూపాయలు దుర్వినియోగానికి బాధ్యులుగా అప్పటి ఇన్‌ఛార్జి ఎండీ ఇ.ఆనందరావే కారణమంటూ విచారణాధికారి నివేదికలో తెలిపారు. తన అధికారం దుర్వినియోగం చేయడం, కేవలం కొంతమందికి అనుకూలంగా వ్యవహరించడానికి ఈ పనులు చేసినట్లుగా తెలుస్తోందని అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ విచారణ పూర్తిస్థాయిలో నిర్వహించడానికి సంబంధిత సాంకేతిక పరిజ్ఞానం ఉన్న అధికారులను నియమించాలని కోరారు. ■

## పీపుల్ ఫర్ లోక్‌సత్తా కొత్త వెబ్‌సైట్ ప్రారంభం

www.peopleforloksatta.org

ప్రపంచవ్యాప్తంగా లోక్‌సత్తా పార్టీని అభిమానించే భారత పౌరులు ఏర్పాటు చేసుకున్న రాజకీయ స్వచ్ఛంద సంస్థ పీపుల్ ఫర్ లోక్‌సత్తా. ఈ సంస్థ అధ్యక్షులు మేడా ప్రసన్న ఇటీవల హైదరాబాద్ వచ్చారు. వారు నిర్వహిస్తున్న కొత్త వెబ్‌సైట్‌ను కృష్ణా జిల్లా మాట్లాం గ్రామ పంచాయితీ సభ్యురాలుగా ఎంపికైన తిరుమాన శేషమ్మతో ప్రారంభింపజేశారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా అధ్యక్షులు డా॥ జయప్రకాష్ నారాయణ్, ప్రధాన కార్యదర్శులు కటారి శ్రీనివాసరావు, లక్ష్మణ్‌బాలాజీలు పాల్గొన్నారు.

# నెల్లూరు జిల్లా యువతకు సరైన వేదిక లోక్‌సత్తా




**రంగనాయకులపేట :** అవినీతి నిర్మూలన చేయాలంటే యువతకు సరియైన వేదిక లోక్‌సత్తా పార్టీ అని యువసత్తా రాష్ట్ర అధ్యక్షుడు పి. శివాజీరాజు పేర్కొన్నారు. యువసత్తా కార్యకర్తల ఒకరోజు రాజకీయ శిక్షణ తరగతులు నగరంలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగాయి. ఈ సందర్భంగా ఆయన అవినీతిని అంతమొందించినపుడే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని దానికి యువకులే నడుం బిగించాలన్నారు. రాజీవ్ యువకిరణాలు పథకంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం... ముఖ్యమంత్రి కేవలం ప్రచార ఆర్భాటానికే పరిమితమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిసత్తా జిల్లా అధ్యక్షుడు హరికేశవ, జిల్లా లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు నర్రా శ్రీధర్, కోశాధికారి మహేష్, యువసత్తా నాయకులు చైతన్య, అజిత్, విద్యార్థిసత్తా నగర ఇన్‌చార్జి శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ ఓటరు దినోత్సవం

జాతీయ ఓటరు దినోత్సవము సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకరవర్గంలో కొయ్యూరు పంచాయితీ రామ్‌కోటి నగర్‌లో వరకు ఓటర్లను నమోదు చేయడమైనది. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా నాయకులు రామారావు బి. అంజయ్యానాయుడు, యస్.కె. సుల్తాన్, ఎన్. సునీల్, యస్.కె. మీరాసాహెబ్, ఎన్. చంద్రశేఖర్, ఎద్దు మహేష్, బాలచందర్, హికేన్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

## సిద్దిపేటలో యూనివర్సిటీకై డిమాండ్

**సిద్దిపేటటౌన్ :** సిద్దిపేటలో యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని లోక్‌సత్తా పార్టీ మహిళా విభాగం మహిళా సత్తా జిల్లా అధ్యక్షురాలు చెందిరెడ్డి శంకరమ్మ, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కొలుగూరి రామచంద్రారెడ్డిలు డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఐదు దశాబ్దాలుగా సిద్దిపేట ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుందని, దానికి తగినట్టుగా ఉన్నత విద్యారంగాన్ని అందుబాటులో తేవడానికి యూనివర్సిటీ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ సమావేశంలో సుగుణ, సంతోష్, కవిత, యాదగిరి, రవీందర్‌రెడ్డి, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా

## బెల్టుషాపులు తొలగించాలి

**సిద్దిపేటటౌన్ :** డివిజన్ పరిధిలోని మద్యం గొలుసు దుకాణాలను తొలగించాలని లోక్‌సత్తా పార్టీ నేతలు స్థానిక ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ డివిజన్‌లో మద్యం అక్రమంగా ప్రవహిసున్న సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు.

మద్యం వ్యాపారులు సిండికేటుగా మారి రూ॥లక్షలు కొల్లగొడుతున్నారని విమర్శించారు. మహిళాసత్తా జిల్లా అధ్యక్షురాలు శంకరమ్మ, నేతలు కొల్లూరి రాంచంద్రారెడ్డి, తాటికొండ సుగుణ, నగేశ్, మిద్దె లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మద్యనియంత్రణకై ఎక్సైజ్ కార్యాలయం ముట్టడి

## అనంతపురం జిల్లా




100 మంది మద్యం బాధిత కుటుంబాల మహిళలను తీసికొని అనంతపురంలోని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు డా॥జె.శ్రీనాథ్‌గారు మరియు వెంకటలక్ష్మీ మహిళాసత్తా అధ్యక్షురాలు సరస్వతమ్మ, ఆధ్వర్యంలో ఒక భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం మద్యం అమ్మకాలను ఆదాయంగా చూస్తుంటే ప్రజాప్రతినిధులు, అధికారులు మద్యం సిండికేట్లుగా ఏర్పడి ప్రజల డబ్బును ఆరోగ్యాన్ని కొల్ల గొడుతున్నారని జిల్లా మహిళాసత్తా నాయకురాలు ఈ సందర్భంగా మాట్లాడారు.

### నేతాజీ జయంతి

జిల్లా కార్యాలయంలో ఎమ్.అమర్‌నాథ్ ఆధ్వర్యంలో లోక్‌సత్తా పార్టీ సమావేశం జరిగింది. లోక్‌సత్తా పార్టీ-మహిళాసత్తా నేతలతో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా జరుపుకొని, జైపాల్‌రోడ్డు దగ్గరన్న వృద్ధాశ్రమంలో వయోవృద్ధులకు బిస్కెట్,పాలు, బ్రెడ్స్ అందరికి పంచారు. ఈ కార్యక్రమంలో ఎమ్.అమర్‌నాథ్, జిల్లా సెక్రటరీ వన్నూరప్ప మరియు ఇస్మాయిల్, సత్యనారాయణ, నాగరాజు, అశోక్, చంద్రశేఖర్, సరస్వతి, సత్తెమ్మ, వెంకటలక్ష్మీ, రాఘవేంద్రమ్మ, దేవి, నందిని, రాజమ్మ, పద్మ, పెద్దక్క, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.



### పేదలకు ఇళ్ళ స్థలాలకై వినతి

లోక్‌సత్తా పార్టీ ఆధ్వర్యంలో ఆర్.డి.ఓ. కార్యాలయం వద్ద పేద ప్రజల ఇళ్ళస్థలాల కోసం పార్టీ ధర్నాని నిర్వహించినారు. ఈ సందర్భంగా సుమారు 100 మంది ఇళ్ళస్థలాలు లేని పేదప్రజలను కలుపుకొని ఆర్.డి.ఓ. కార్యాలయము వద్దకు ఒక ర్యాలీగా వచ్చి ఆర్.డి.ఓ గౌతమి గారిని కలిసి ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డా॥జె.శ్రీనాథ్‌గారు మాట్లాడుతూ పేదలకు తక్షణం ఇళ్ళస్థలాలు కేటాయించి గృహాలు నిర్మించి ఇవ్వాలని కోరగా, ఆర్.డి.ఓ.గారు స్పందించి ఈ సమస్యను పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో వన్నూరప్ప, ఇస్మాయిల్ అమర్‌నాథ్, నబిరసూల్ సత్యానారాయణ సరస్వతి మరియు ఇతర మహిళలు పాల్గొన్నారు.

### మృతుడి కుటుంబానికి సాయం

**ధర్మవరం రూరల్ :** పట్టణంలోని శివానగర్‌కు చెందిన చీరే చంద్రశేఖర్ కుటుంబానికి లోక్‌సత్తాపార్టీ తమవంతు సాయం అందించింది. చేనేత కార్మికుడైన చంద్రశేఖర్ అప్పులబాధతో బాధపడుతూ గుండెపోటుతో నాలుగురోజుల క్రితం మృతిచేందాడు. దీంతో స్థానిక లోక్‌సత్తా పార్టీ నాయకులు శామ్యూల్, కుందెం లక్ష్మీనారాయణ, హరి, నాగరాజు, విజయలక్ష్మీ, సుశీల, నారాయణస్వామి, బాషా, పుల్లారెడ్డి తమవంతు సాయంగా నిత్యావసరసరుకులు అందజేశారు.

# మున్సిపాలిటీలలో పన్నులకు తగ్గ సేవలు అందించాలి

## శ్రీకాకుళం జిల్లా



**శ్రీకాకుళంలో వివిధ వార్డులలో శిక్షణా కార్యక్రమాలు:** మునిసిపాలిటీలో ప్రజలనెత్తిన భారీగా పన్నులు పెంచినప్పటికి, పెంచిన పన్నుల మేరకు ప్రజలకు తగిన సేవలందించడంలో మునిసిపల్ అధికారులు, పాలకవర్గాలు విఫలమవుతున్నాయని లోక్‌సత్తా రాష్ట్ర ప్రతినిధి కె. అనంత శ్రీనివాస్ అన్నారు. జిల్లా అధ్యక్షులు కె.పోలినాయుడు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ నాయకత్వ లక్షణాలు అలవర్చుకుంటే కార్యాలయాలలో పనులే సకాలంలో చేయించుకునేందుకు వీలు కలుగుతుందని అన్నారు.

**10, 17, 21వ వార్డులలో శిక్షణ**

పార్టీ పట్టణంలో లోక్‌సత్తా కార్యకర్తలకు 10, 17, 21వ వార్డులలో నాయకత్వ శిక్షణా శిబిరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా రాష్ట్ర కార్యదర్శి డి.విష్ణుమూర్తి, పార్టీ నాయకులు పంచాది రాంబాబు, బి.జగదీష్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.




**కార్మికులపై లాఠీఛార్జి దారుణం**

**గుజరాతీపేట/బలగ :** రెడ్డీస్ కార్మికులు గత మూడునెలలుగా తమ న్యాయమైన కోరికల సాధన కోసం పోరాడుతున్నా, సమస్యలు పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేయకపోగా పోలీసులు లాఠీఛార్జ్ చేయడం దారుణమని లోక్‌సత్తా జిల్లా అధ్యక్షుడు పోలినాయుడు అన్నారు. కార్మికుల సమస్యలపై కార్మికశాఖ స్పందించి వారికి తగిన న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పంచాది రాంబాబు, జిల్లా కార్యదర్శి బి.జగదీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.




**మెరుపు సాహితీసంస్థ ఆవిర్భావం**

జనవరి -2 తారీఖున శ్రీకాకుళంలో మెరుపు సాహితీ సేవా సంస్థ ఆవిర్భవించింది. ఈ సందర్భంగా స్థానిక ఎన్.జి.ఓ.హోంలో సంస్థ ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర ఎన్.జి.ఓ ఉపాధ్యక్షులు చౌదరి పురుషోత్తమనాయుడు ముఖ్యఅతిధిగా హాజరై, సాహిత్యం అట్టడుగువర్గాల వారికి చేరువకావాలన్నారు. అలాగే ఎందరో ఔత్సాహిక రచయితలను ఈ సంస్థ ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో ప్రముఖ కథారచయిత్రి కె.కె.భాగ్యశ్రీ, రవిశాస్త్రి ప్రధాన వక్తలుగా ప్రసంగించారు. సంస్థ లక్ష్యాలను అధ్యక్ష, కార్యదర్శులు ఈ వేమన, కొనే సతీష్ కుమార్‌లు తెలియజేసారు. కార్యక్రమంలో డా॥గంజి ఎజ్రా రచించిన జర్నలిజం నిన్న, నేడు , రేపు పుస్తకాన్ని ఆవిష్కరించారు.

**బలమైన లోక్‌పాల్ కోసం పోరాటం**

**శ్రీకాకుళం (టౌన్) :** దేశానికి బలమైన లోక్‌పాల్, రాష్ట్రానికి బలమైన లోకాయుక్త ఏకకాలంలో చట్టం చేసి సమర్థవంతంగా అమలు చేస్తేనే అవినీతిని అరికట్టగలమని, యువసత్తా రాష్ట్ర ఉపాధ్యక్షులు పంచాది రాంబాబు అన్నారు. స్థానిక యువసత్తా సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోక్‌పాల్, లోకాయుక్తల కోసం యువతో చైతన్యాన్ని తెచ్చేందుకు యూత్ అసెంబ్లీలను నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వి. అప్పలరాజు, పి. రవికుమార్, గౌరీశంకర్, జ్యోతి ప్రకాష్ పాల్గొన్నారు.

# ఓటర్లుగా చేరాలి – ఓటు వేయాలి

## తిరుపతిలో చైతన్య కార్యక్రమం




**ఓటు హక్కు మన జన్మ హక్కు**

భారత జాతీయ ఎన్నికల దినోత్సవాన్ని పురస్కరించుకొని లోక్‌సత్తా పార్టీ ఆధ్వర్యంలో మహిళాసత్తా అధ్యక్షురాలు కత్తి లక్ష్మీ రాజ్యం ఆధ్వర్యంలో స్థానిక మహతి ఆడిటోరియం నుండి యస్. ఎన్. యూనివర్శిటీ శ్రీనివాస ఆడిటోరియం వరకు ప్లే కార్డులను ప్రదర్శిస్తూ ఓటు హక్కు ప్రాధాన్యతను తిరుపతి పుర ప్రజలకు తెలియజేస్తూ భారీ ర్యాలీ చేయడం జరిగింది. శ్రీనివాసా ఆడిటోరియం నందు తిరుపతి ఆర్.డి.ఓ. ప్రసాద్, అర్బన్ ఎమ్.ఆర్.ఓ. నాగార్జున రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ప్రసాదరావు ఆహ్వానం మేరకు సభను ఉద్దేశించి మహిళాసత్తా జిల్లా అధ్యక్షురాలు కత్తి లక్ష్మీరాజ్యం మాట్లాడుతూ 18 సం॥ కలిగిన ప్రతి భారతీయ పౌరుడు ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకోవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా పార్టీ మహిళాసత్తా జిల్లా అధ్యక్షురాలు కత్తి లక్ష్మీ రాజ్యం, రేణుకమ్మ, క్రాంతినగర్ మహిళా కమిటీ అధ్యక్షురాలు, సెక్రటరీ జ్యోతి, ట్రెజరర్ హేమావేతి, ప్రసన్నలక్ష్మి. సరోజమ్మ, జ్యోతి, యల్లమ్మ, ఇంద్రాణి, భవాని, వాణి, సుబ్బలక్ష్మి, రేణుక, కల్పన, ఈశ్వరి, కొండమ్మ,అముద, లక్ష్మి, సరస్వతి, స్వర్ణలత, శ్రీలక్ష్మి, మమత, కల్పన, విజయమ్మ, రమ్య, మాధురి, కుసుమలక్ష్మి, నందిని, దివిజ, శైలజ, భారతి, వసంతమ్మ, కళావతి, నాగమ్మ, రేణుకాదేవి, శ్రీదేవి, రాజేశ్వరి, మహేశ్వరి, జుబేదా, హసీనా, రాధ, మేరి, జుబేదా, శైలజ, అమ్ములు, విహారిక, అనూహ్య, గ్రీష్మ తదితర మహిళలు అందరు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంకండి : భీశెట్టి బాబ్జీ




**అరసవల్లి :** లోక్‌సత్తా ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన పట్టణ కార్యకర్తల సమావేశంలో లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు భీశెట్టి బాబ్జీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసగించారు. రానున్న మున్సిపల్ ఎన్నికలకు పార్టీని పూర్తిస్థాయిలో సన్నాద్ధం చేయడానికి తగిన కార్యచరణ ప్రణాళికలను రూపుదించామని తెలిపారు. పట్టణంలో మెరుగైన సదుపాయాలు కల్పించి అవినీతి రహితపాలనను లోక్‌సత్తా పార్టీ మాత్రమే అందించగలదని, అందుకోసం సామాన్య, మధ్య తరగతి యువత మహిళలు లోక్‌సత్తా పార్టీలోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కె.పోలినాయుడు, పంచాది రాంబాబు, బి.జగదిష్, ఎ.నాగేశ్వరరావు, అప్పలరాజు, పట్టణకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువకులు రాజకీయాల్లోకి రావాలి

**చీపురుపల్లి :** వివేకానందస్వామి తన ఆశలన్నీ యువతపైన పెట్టుకున్నారన్నారు. యువతపైనే భారతదేశ భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. సమర్థులైన యువకులు రాజకీయాల్లోకి రావాలని లోక్‌సత్తా పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు రెడ్డి లక్ష్మునాయుడు పిలుపునిచ్చారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో యువజన దినోత్సవం, వివేకానంద స్వామి జయంతి ఘనంగా నిర్వహించారు. వివేకానందుడి స్ఫూర్తితో త్వరలో రాజకీయ శిక్షణ సంస్థ ఏర్పాటు చేస్తారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిలోకి దింపడానికి సమర్థులైన వారిని సిద్ధంచేస్తామన్నారు. దీనిలో రేగిడి దాలినాయుడు, యందవ రమణ, సోమశేఖర్, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో రైతుల రిలే నిరాహార దీక్షలు






## గుంటూరు జిల్లా

**వ్యవసాయరంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యం**

**నరసరావుపేట వెస్ట్ :** వ్యవసాయాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని రెడ్‌క్రాసు హాలులో నిర్వహించిన అఖిలపక్షరైతు సదస్సులో పలువురు వక్తలు పేర్కొన్నారు. సభకు నియోజకవర్గ కన్వీనర్ ఈదర గోపీచంద్ అధ్యక్షత వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ గజ్జల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా రైతులంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గోపీచంద్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని కాపాడు కుంటే గ్రామాభివృద్ధి సాధ్యమవు తుందన్నారు. ఈ సదస్సులో సీపీఐ రైతుసంఘ నాయకుడు కామినేని రామారావు, బీజేపీ నాయకుడు కిషర్‌స్వామి, అఖిల భారత కిసాన్ సంఘనాయకుడు శివాపరపు రోశయ్య, రొంపిచర్ల రైతు వేదిక నేత రమేష్‌బాబు, లోక్‌సత్తా పార్టీనేత సరికొండ కృష్ణంరాజు, రైతులు వల్లెపు ఏడుకొండలు, అల్లూరి కోటేశ్వరరావు, జల్లికోటయ్య, పాత వెంకటేశ్వర్లు, సర్దార్‌పాషా, మారూరి రామలింగారెడ్డి, సింగంరామిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం రైతు నేతలు ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారి కె.సత్యనారాయణను కలిసి వినతిపత్రం సమర్పించారు.

**స్వతంత్ర రైతు సంఘాల నిరాహార దీక్షలు**

**నరసరావుపేట పట్టణం :** రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం శాశ్వత చర్యలు తీసుకోవాలని మహిళాసత్తా రాష్ట్ర అధ్యక్షురాలు నందూరి సరోజ అన్నారు. లోక్‌సత్తా అనుబంధ సంస్థ స్వతంత్ర రైతు సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో రైతుల రిలే నిరాహార దీక్షను ఆమె ప్రారంభించారు. దీక్షలు ఫిబ్రవరి 5వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు. తొలుత ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేసి ప్రదర్శనగా దీక్షా శిబిరం వద్దకు చేరుకున్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దీక్షలో సూపూరి విష్ణుమూర్తి , గెల్లి కోటయ్య, గరికపాటి అంకమ్మ, ఎస్. లక్ష్మీ నారాయణలు కూర్చున్నారు. జిల్లా మహిళాసత్తా అధ్యక్షురాలు లలితకుమారి, పట్టణ అధ్యక్షురాలు నిర్మలా బోస్, ఈదర గోపిచంద్, పూజల హనుమంతరావు, బాపతు రామకృష్ణారెడ్డి, ఆళ్ల సుబ్బారెడ్డి తదితరులు హాజరయ్యారు. పలు పార్టీల నేతలు శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు.

## చిలకలూరిపేటలో వృద్ధులకు అన్నదానం

లోక్‌సత్తా పార్టీ ఆధ్వర్యంలో ఎ.యం.జి. ఇండియా ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు స్వర్గీయ యస్.జాన్‌డేవిడ్ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని బాపూ వృద్ధుల ఆశ్రమమునందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతివైపరీత్యాలు సంభవించినప్పుడు ఎ.ఎమ్.జి.సంస్థ సేవలందించడం ఎంతో అభినందనీయం అని లోక్‌సత్తా పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ భానుప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో బాపూ వృద్ధాశ్రమ కార్యదర్శి మురికిపూడి ప్రసాద్, ఆరాద్యుల రామకృష్ణ, షేక్ అబ్దుల్ రజాక్, రియాజ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు..

# పాఠశాలల్లో కనీస వసతులు కల్పించాలి

## విశాఖపట్నం జిల్లా

### నేతాజీ యువతకు ఆదర్శం

**బీచ్‌రోడ్ :** నేతాజీ కలలుగన్న నిజమైన స్వరాజ్య స్థాపనకు రాజకీయపార్టీలు కృషి చేయాలని, ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులుగా ఉండాలని యువసత్తా విశాఖజిల్లా నాయకులు రామ్‌శశిధర్ అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని లోక్‌సత్తా పార్టీ ఆధ్వర్యంలో ఆర్కేబీచ్‌లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. నేటి యువత నేతాజీ స్ఫూర్తితో నాయకత్వ లక్షణాలను అలవరుచుకోవాలన్నారు. పార్టీ నాయకులు కిశోర్ కుమార్, యువసత్తా నాయకులు ప్రసాద్, అజిత్‌కుమార్, తేజ, సునీల్ కుమార్, శ్రీచైతన్య, రవికిరన్, కృష్ణహరినాథ్ తదితరులు పాల్గొన్నారు.




### లోక్‌సత్తా సభ్యత్వ నమోదు

**సాగర్‌నగర్ :** జీవీఎంసీ ఆరో వార్డు పరిధి సాగర్‌నగర్‌లో లోక్‌సత్తా యువజన విభాగం ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వనమోదు కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సుమారు 200 సభ్యత్వాలు నమోదు చేయించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కల్నర్ శర్మ, యువజన విభాగం సభ్యులు ప్రసాద్, నాయుడు, టి.ఎస్.ఎన్. రాజు పాల్గొన్నారు.

### కోరమండల్ రోలర్ ఫ్లోర్ మిల్లుపై ఫిర్యాదు

**అక్కయ్యపాలెం :** కోరమండల్ రోలర్ ఫ్లోర్ మిల్లు వల్ల గాలి, నీరు కలుషితమవుతున్నాయని, శబ్దకాలుష్యంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సాయినగర్ కాలనీ వాసులు జీవీఎంసీ కమీషనర్ బి.రామాంజనేయులుకు వివరించారు. లోక్‌సత్తా పార్టీ నగర కార్యవర్గ సభ్యులు, కాలనీవాసులు కమిషనర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. లోక్‌సత్తా పార్టీ నగర కార్యనిర్వాహక వర్గ సభ్యుడు ప్రసాద్, నాయుడు, జోయ్ తదితరులు పాల్గొన్నారు.



### పాఠశాలల్లో కనీస వసతులు కల్పించాలి

**వన్‌టౌన్ :** ప్రభుత్వజిల్లా, మండల పరిషత్తు పాఠశాలల్లో కనీస వసతులు కల్పించాలని లోక్‌సత్తా పార్టీ యువజన విభాగం యువసత్తా కలెక్టర్ లవ్‌అగర్వాల్‌కు విజ్ఞప్తి చేసింది. తమ అభ్యర్థన పట్ల కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, తక్షణమే చొరవ తీసుకొని వసతులు కల్పించేందుకు చర్యలను తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో యువసత్తా నాయకులు ఐ.జె.వి.వి.ప్రసాద్, అజిత్‌కుమార్, పెద్దింటి శ్రీచైతన్య, రాంశశిధర్, రవి కిరణ్, మిధున్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

### బీసీ ఓటర్ల గణనకు ఉత్తర్వులు జారీ

మున్సిపాలిటీల ఎన్నికల నిర్వహణకు సంబంధించి బీసీ ఓటర్ల గణనకు పురపాలక శాఖ కార్యదర్శి విజయకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం గత నెలలో ప్రచురించిన తాజా ఓటర్ల జాబితా ఆధారంగా బీసీ ఓటర్ల లెక్కింపు ఈ నెల 6 నుంచి ప్రారంభించాలని.. ఆ ప్రక్రియను మార్చి 26 నాటికి పూర్తి చేయాలని పేర్కొన్నారు.

# దేశాభివృద్ధికి యువత పాటుపడాలి







## అనంతపురం జిల్లా

### మనదేశ ఆధ్యాత్మిక సంపదను కాపాడుకోవాలి

ఆత్మవిశ్వాసంతో నిలబడిన భారతదేశ ఆధ్యాత్మిక సంపదను, ఆధునిక యుగానికి తగిన రీతిలో మలుచుకోని కాపాడుకోవాలని లోక్‌సత్తా పార్టీ నాయకులు బి. బాబు తెలిపారు. స్వామి వివేకానంద జయంతి వేడుకను లోక్‌సత్తా పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. వివేకానందుని స్ఫూర్తితో యువత నడుచుకోవాలని, అవినీతి, పేదరిక నిర్మూలన కోసం యువత, నడుం బిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్‌కుమార్, తిప్పేస్వామి, రియాజ్, లోకేష్, అరుణలు పాల్గొన్నారు.

### దేశాభివృద్ధికి యువత పాటుపడాలి

**రాయదుర్గంటౌన్ :** పట్టణంలోని అజీజియా షాదీమహల్లో స్థానిక లోక్‌సత్తా నాయకులు బాబు ఆధ్వర్యంలో దేశ రాజకీయాల్లో విద్యార్థి, యువత పాత్ర అనే అంశంపై చర్చావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కన్వీనర్ ఓంకార్ మాట్లాడుతూ దేశభవిష్యత్తు యువతపై ఆధారపడి వుందని, రాజకీయాల్లో యువత రావాల్సిన అవసరం వుందన్నారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా పార్టీ నాయకులు మహమ్మద్ గౌస్, శామ్యూల్, రెడ్డప్ప, వెంకటలక్ష్మి, పద్మ, పెద్దక్క, స్థానిక నాయకులు అబ్దుల్లా, రియాజ్, లోకేష్ ఇబాదుల్లా, అమీర్, చిదానంద, దాదు, విద్యార్థులు పాల్గొన్నారు.

### శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలి

**రాయదుర్గంటౌన్ :** ప్రభుత్వం జిల్లాలో శాశ్వత కరువు నివారణ చర్యలను తక్షణం చేపట్టాలని లోక్‌సత్తా జిల్లా కార్యదర్శి వన్నూరుస్వామి, కార్యవర్గసభ్యులు గౌస్, రెడ్డప్ప, మహిళాసత్తా నాయకురాలు వెంకటలక్ష్మి డిమాండ్ చేశారు. మద్యం అమ్మకాలపై ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధ రైతుల కష్టాలను తీర్చడంలో చూపడం లేదన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. అనంతలో పర్యటించిన కేంద్ర అధ్యయన బృందానికి రైతుల సమస్యల పై డిమాండ్లను పరిష్కరించాలని కోరినట్లు చెప్పారు. శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలని, పీఏబీఆర్‌కు 10 టీఎంల నీరు కేటాయించాలని, హెచ్ఎల్‌సీకి సమాంతర కాలువ ఏర్పాటు చేయాలని నదీజలాలతో చెరువులను నింపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బాబు, రియాజ్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

### బీహార్‌లో దాణా కుంభకోణంలో 26 మందికి జైలు

బీహార్‌లో 1990లో జరిగిన దాణా కుంభకోణం కేసులో 26 మంది నిందితులకు సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. ఇందులో పశు సంవర్ధకశాఖకు చెందిన 10 మంది మాజీ అధికారులు కూడా ఉన్నారు. నిందితులకు ఐదేళ్ల వరకూ జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి జస్టిస్ జి.కె. సింగ్ తీర్పు చెప్పారు.





అమెరికాలో బే ఏరియాలో పీపుల్ ఫర్ లోక్‌సత్తా సభ్యులతో



లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు డి.వి.వి.యస్. వర్మ
ఉపాధ్యక్షులు యస్. మనోరమ



పీపుల్ ఫర్ లోక్‌సత్తా కొత్త వెబ్‌సైట్‌ను ప్రారంభించిన తిరుమాన వేణు




సమ్మె చేస్తున్న జూడాలకు జేపీ సంఘీభావం

RNI.Reg. No. APTEL/2010/32219 Postal Reg. No. HD/1126/2010-12




రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా మారుస్తున్న ప్రభుత్వానికి
వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించిన లోక్‌సత్తా పార్టీ నాయకులు





To,

**Book-Post**
PRINTED MATTER

If not delivered please return to:

**Lok Satta Times**
8-2-674B/2/9, Plot No. 93
Happy valley, Road No. 13A
Banjara Hills, Hyderabad - 500 034

Edited, Printed & Published at Hyderabad by Dr. Jayaprakash Narayan, Flat No. B. 504, Pasha Court, Somajiguda, Hyderabad - 500 082, Printed at Kala Jyothi Process Pvt., Ltd., 1-1-60/5, RTC"X" Roads, Hyderabad